సూర్య
www.suryaa.com



సంతోషాలు
మళ్ళీ వస్తాయి
(2లో...)

# ప్రజ్ఞ



suryaapragna71@gmail.com
బుధవారం 1 మే 2024
పేజీలు 12




# పదవ తరగతి తర్వాత విద్యావకాశాలు

---

**TET / DSC English Methodology** ★ **మెంటల్ ఎబిలిటి**

---



జనరల్ సైన్స్ (3లో... )




కరెంట్ అఫైర్స్ (9లో... )



తెలంగాణ జాగ్రఫీ (10లో)

## పోటీ పరీక్షల ప్రత్యేకం

# సంతోషాలు మళ్ళీ వస్తాయి

**జీవితంలో జరిగే ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారితీస్తుంది. జీవితంలో జరిగే ఒక అవమానం మరో గొప్ప రాజపూజ్యానికి దారితీస్తుంది. దీనిని గమనించుకుంటే మన జీవితానికి గొప్ప ఊరట లభిస్తుంది. రేపటి రోజు బాగుంటుందనే కదా ఈ రోజున మనం బ్రతికేది. ఈ ఆశావాదం గనక లేకపోతే జీవితాలపై ఆశలు వదులుకోవలసినదే. చావు అంచువరకూ వెళ్ళి తృటిలో తప్పించుకొని ఆనక కారణ జన్ములుగా మారిన వారూ ఉన్నారు. చాలా మంది పెద్దలు చెప్పేదేమంటే జీవితంలో ఒకటి, రెండు దెబ్బలు తగలాలి. అపుడే రాటుదేలతారు. అలా కాక కంఫర్ట్ జీవితానికి అలవాటుపడితే పరిస్థితులు ఏ కొంచెం మారినా తట్టుకోలేరు.**

నేటి యువతకు ప్రతీదీ ఓవర్‌నైట్‌లో జరగ వలసి నదే. ఆగలేరు. లాగ్ అంటారు. ఒక చెట్టు మహా వృక్షంగా మారటానికి కొన్ని వత్సరాలు తీసుకుం టుంది. అలానే మన జీవితంలో కూడా రోజూ అద్భుతాలు జరగవు. కొన్నేళ్ళకి అద్భుతాలు జరుగు తాయి. అప్పటివరకు మనం వేచి ఉండాలి. వేచి ఉండాలి అంటే ముందు మనం బతికి ఉండాలి. బతికి ఉండాలంటే సమాజం గురించి పెద్దగా ఆలోచించ కూడదు. మారుతున్న సమాజాన్ని గమనించాలి. కానీ మనం, మన విలువలు మారకూడదు, మార్చుకోకూడదు. అందరూ మారుతున్నారు, మనమూ మారాలి అనే భావనలో మనుషులను పడదోసుకుంటూ వెళ్ళకూడదు.

**నలుగురితో నారాయణ అనొద్దు....**

కొందరి అభిప్రాయాలు తరచుగా మారి పోతుంటాయి. మరికొందరి అభిప్రాయాలు బలంగా, ధృడంగా ఉంటాయి. అభిప్రాయాలు మార్చుకొనేవారు అందలం ఎక్కినా ధృడంగా ఉన్నవారి భావాల వల్లనే అనేది మరువరాదు. నేను డిగ్రీ సెమిస్టర్ పరీక్షల జవాబులను మూల్యాంకనం చేస్తుంటాను. నా వద్దకు వచ్చేవి ఒక నలభై ఆన్సర్ షీట్లు అనుకుంటే, వానిలో దాదాపుగా 38మంది ఒక ఆన్సర్ మక్కీకి మక్కీ దించేస్తుంటారు. అందరూ ఒకే గైడ్ టెస్ట్‌పేపర్ చదవటమో, మరేదేనో నాకు తెలియదు కానీ ఓ ఇద్దరు జవాబులు వెరైటీగా, కాన్సెప్టబుల్ గా సబ్జెక్టివ్‌గా రాస్తారు. మరి నేను ఎవరికి ఎక్కువ మార్కులిస్తానో మీరు గెస్ చేయగలరు. జీవితంలో నలుగురితో నారాయణ అనొద్దు.రాజీపడి రాళ్ళుగా మారొద్దు. రత్నాల్లా మెరవాలి. పదిమంది మీ గురించి గొప్పగా చెప్పు కోవాలి. ఆ గొప్పలో మీరు సమాజానికి ఉపయో గపడాలి. **జీవించడం ఎందుకో తెలిసిన వ్యక్తి జీవనం ఎలా ఉన్నా భరించగలరు. ప్రతిదానికి ఒక సమయం ఉంటుంది.**



మీ జీవితంలో యవ్వనం కేవలం 15 సంవత్సరాలే. వన్స్ పెళ్ళి అయిందా?! ఇకపై మీరు చేసే ప్రతి పనికి మరొకరికి జవాబుదారీ అవ్వాల్సిందే! ఎట్టిపరిస్థితుల్లోనూ మీ జీవితం మీ చేతిలో ఉండదు. మీ రిమోట్ ఎవరుపడితే వారు కంట్రోల్ చేస్తారు. స్క్రీన్‌పై మీ బొమ్మను చూసి ఆనందపడతారు. అంటే పెళ్ళి చేసుకోవద్దని కాదు, కానీ ప్రతిదానికి ఒక సమయం ఉంటుందనేది చెప్పదలచాను.

**ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది.**

నారా చంద్రబాబునాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సి.ఎం.గా ఉన్నపుడు వచ్చిన అనేక డి.ఎస్సీ ప్రకటనల్లోని ఒక డిఎస్సీ ప్రకటనకు స్పందించి అప్లయి చేసి భీకరంగా చదివాడు ఒక బాబు. కానీ పాపం తోటివారు ఎంపికయ్యారు. కానీ తాను టీచర్‌గా ఎంపిక కాలేదు. ఆ బాబు భలే బాధపడ్డాడు. ఎంతగా అంటే హృదయం కందిపోయే లాగ. కానీ అదే సమ యంలో డి.వై. ఇ.ఓ.కు అనగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌కి నోటిఫికేషన్ పడి ఉన్నది. కసిమీద తాను మళ్ళీ చదివాడు. ఈసారి ఏకంగా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయ్యాడు. తాను డి.ఎస్సీకి సెలక్ట్ అయి ఉంటే ఒక టీచర్‌గా మిగిలిపోయేవాడు. కానీ దానిని సాధించలేక పోయినందున డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయి ఆనక కొన్నాళ్ళకి డి.ఇ.ఓ. అయి జిల్లా టీచర్లందరి మీద అధిపతి అయ్యాడు. జిల్లా విద్యాశాఖకు తాను కార్యనిర్వాహకుడు అయ్యాడు. ఇన్‌స్పెక్షన్లపై స్కూళ్ళకు వెళితే తనతో డీఎస్సీకి ప్రిపేరయి సెలక్ట్ అయిన టీచర్లు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. చూడండి! అందుకే నేనంటున్నా 'ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది. కావలసినదల్లా ఒకే ఒక్క ఆశావాదం.

**మనసు పెట్టి పని చేయండి...**

మీరు ఒక పనిని మొదటిసారి చేస్తున్నపుడు తప్పనిసరిగా మీ మెదడు అందులో పెట్టి తీరాలి. అప్పుడు ఆ పని ఎలా చేయాలో తెలుస్తుంది. అనంతరం ఆ పని రెండోసారి చేయవలసివచ్చినపుడు అది సులువు అవుతుంది. ఎంతటి సులువు అంటే మీరు వేరొకరికి చెప్పేటంతగా.

**మైండ్ సెట్ మార్చుకోవాలి...**

మన ఉద్యోగార్థుల్లో చాలామంది గ్రూప్స్ పరీక్షలకి ఎంపిక కాలేకపోయాము అని బాధ పడుతుం టారు. కానీ భవిష్యత్తుని ఎవరు చూచారు అంచనాలు వేయడం తప్పు. ఏమో? రేపు మీకోసం ఇంతకన్నా పెద్దది దేవుడు రాసిపెట్టే ఉంటాడు. కొన్ని ఉదాహరణలున్నాయి కదా! మీ కష్టం మీరు చేయండి. మీరు చేసే ఈ కష్టం ఏ రంగంలోనయినా మిమ్మలను ఉన్నత శిఖరాలకి చేరు స్తుంది. ఆందోళన వల్ల ఒత్తిడి, ఈ రెండూ కలసి మంచి జీవనానికి శత్రువులు అని గ్రహించండి. ఎంతసేపటికీ నాకేంటి లాభం? అనుకోకుండా నేను కూడా అంటూ మైండ్ సెట్‌తో ఉండండి. ప్రకృతి కరుణించక మానదు. వర్షం కురవక ఆగదన్నట్లుగా మీ జీవితంలోనూ ఆనంద పుష్పాలు పూస్తాయి. పచ్చటి తివాచీ పరచుకుంటుంది. ఒక్కసారి మనం మన గత జీవితానికి తిరిగి చూస్తే అన్నీ దుఃఖాలే ఉండవు. అందు లో సంతోషాలూ ఉంటాయి. అవే సంతోషాలు మళ్ళీ మన జీవితంలో రిపీట్ కాకుండా ఉంటాయా? చెప్పండి?



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. నవీన రాతియుగపు కుండలకు సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రిందిది నిజమైనది?**
ఎ. చేతులతో తయారుచేసిన కుండలు
బి. కుమ్మరి చక్రంతో చేసిన కుండలు
సి. నగిషీలతో చేసిన మృణ్మయ కుండలు
డి. అసలు కుండలనే ఉపయోగించలేదు.

**2. చరిత్రపూర్వ యుగం నుండి చరిత్ర యుగం వరకు కొనసాగింపుగా ఆదిమానవుడు వాడిన చేతి పని ముట్లు, ఆనవాళ్ళు లభించిన ఏకైక ప్రదేశం ఏది? (ఆంధ్రాలో)**
ఎ. నాగార్జున కొండ బి. ఉట్నూరు
సి. పెదబంకూరు డి. పిక్లీ హాల్

**3. నవీన రాతియుగపు ఉన్నతమైన సాంఘిక, సాంస్కృతిక జీవనానికి దర్పణం పట్టేది?**
ఎ. రాతి పెయింటింగ్‌లు
బి. అందంగా అలంకరింపబడిన కుండలు
సి. టెర్రకోట మట్టితో చేసిన అలంకరణ వస్తువులు
డి. పైవన్నీ

**4. మెగా లిత్ అనే పదానికి అర్థం?**
ఎ. సమాధులు బి. నిర్మాణాలు
సి. చనిపోయిన వారిని తగులబెట్టడం
డి. మరణించిన వారి వస్తువులపై కట్టిన కట్టడం

**5. 8 కాళ్ళతో చేసిన ఒక మట్టి జంతువు పొట్టలో చనిపోయిన వ్యక్తిని ఉంచి సమాధి చేయటాన్ని ఏమంటారు?**
ఎ. మెన్‌హిర్ బి. డొలమెన్
సి. సిస్ట్ డి. సోర్కఫోగస్

**6. ఆరుకాళ్ళతో మట్టితో చేయబడిన గొర్రె ఆకారం కలిగిన పొట్టలో చనిపోయిన మనిషిని పెట్టి సమాధి చేయబడిన ప్రదేశం ఏది?**
ఎ. నాగార్జున కొండ బి. జగ్గయ్యపేట
సి. శంఖవరం డి. ఉట్నూరు.

**7. మెగా లితిక్ పీరియడ్ కి చెందిన రాతి సమాధుల్లో బయల్పడిన కుండలకు సంబంధించి ఈ క్రింది వానిలో ఏది నిజం?**
ఎ. నల్లటి కుండలు మరియు గోధుమరంగు మట్టి పాత్రలు
బి. టెర్రకోట మట్టిపూసలు మరియు గవ్వలు చంద్రకాంతి శిలలు
సి. ఇనుముతో చేసిన వస్తువులు డి. పైవన్నీ

**8. మెగా లిథిక్ కల్చర్‌కి సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రింది వానిలో ఒకటి నిజం కాదు?**
ఎ. రకరకాల ఆకృతులలో కుండలు ఉన్నాయి
బి. గోడలు బంకమన్నుతో చేయబడి ఉన్నాయి.
సి. ఇనుముతో కూడిన పరిజ్ఞానం ఉంది.
డి. చనిపోయిన వారి సమాధులలో పెంపుడు జంతువుల అస్థిపంజరాలు ఉన్నాయి.

**9. మెగా లిథిక్ కాలంనాటి లేదా బృహత్ శిలా యుగం కాలంనాటి వ్యవసాయ పద్ధతులలో సూచన చేసే అంశం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ఇనుప నాగళ్ళు , ఇనుప కొడవళ్ళను వాడడం
బి. పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవటం
సి. నదీ తీరాల వద్ద తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడం
డి. పైవన్నీ

**10. మెగా లితిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకా రపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**11. ఆంధ్రాలో నివసించిన పాత రాతియుగపు మానవుడు ఏ జాతికి చెందిన వాడు?**
ఎ. హెూమోసేపియన్
బి. హెూమో ఎరాక్టస్
సి. హెూమోసేపియన్ సేపియన్
డి. నియార్తాండల్

**12. కృష్ణాజిల్లా ఉస్తపల్లి ఏ పాత రాతియుగపు పనిముట్లకు కేంద్రం?**
ఎ. రాతి ఈటెలు బి. చేతి గొడ్డళ్ళు
సి. రాతి పెచ్చులు డి. చెకుముకి రాళ్ళు

**13. యాగంటి సమీపాన జ్వాలాపురం ఏ పనిముట్లకి ఆయుధాలకి ప్రసిద్ధి?**
ఎ. ఎముకల పరిశ్రమ బి. చేతి గొడ్డల్ల పరిశ్రమ
సి. గోకుడు రాళ్ళ పరిశ్రమ
డి. రాతి పెచ్చుల పరిశ్రమ

**14. ఈ క్రింది వానిలో ఆషులియన్ పరిశ్రమకు చెందిన రాతి వస్తువులు ఏవి?**
ఎ. చేతి గొడ్డళ్ళు బి. విల్లు, బాణం
సి. రాతి మొనలు డి. ఒడిసె రాళ్ళు

**15. చరిత్రపూర్వయుగంలో ఆంధ్రాలో సంచరించిన మహా గౌళి ఏ కాలానికి చెందినది?**
ఎ. మెసోలితిక్ బి. మిసోజాయిక్
సి. చాల్కో లితిక్ డి. అప్పర్ పాలియో లిథిక్

**16. స్థూపాలకు ముందు ఆంధ్ర ఆదిమానవులు నిర్మించిన వాస్తు నిర్మాణాలు ?**
ఎ. విహారాలు బి. ఆరామాలు
సి. కైరన్లు డి. రాతి గుహలు

**17. నిప్పుని మండించిన బూడిద రాశులు బయల్పడిన ఆంధ్ర ప్రాంతం ఏది?**
ఎ. శంఖవరం బి. పాలువాయి
సి. హాలికల్ డి. కొత్తకల్లు

**18. ఈ క్రింది వానిలో పాత రాతియుగపు పనిముట్టు కానిది గుర్తించండి?**
ఎ. రాతిపెచ్చు బి. రాతి కొడవలి
సి. ఈటెమొన డి. స్ఫటిక శిల

**19. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఆర్కియాలజీ మ్యూజియం నెలకొన్న ప్రదేశం ఏది?**
ఎ. సింగరాయకొండ బి. కనపర్తి
సి. హనుమంతుని పాడు డి. త్రిపురాంతకం

**జవాబులు :**
1)ఎ, 2)ఎ, 3)డి, 4)ఎ, 5)డి, 6)సి, 7)ఎ, 8)డి, 9)డి, 10)సి, 11)ఎ, 12)బి, 13)ఎ, 14)ఎ, 15)బి, 16)సి, 17)డి, 18)బి, 19)బి

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# జనరల్ సైన్స్

**1. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. ప్రపంచ అటవీ విస్తీర్ణంలో మన దేశం యొక్క అటవీ విస్తీర్ణం 1.75%
2. తలసరి అటవీ విస్తీర్ణం 0.024 హెక్టర్లు మాత్రమే
3. ఇండియన్ స్టేట్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021 ను 2022 జనవరి 12 న విడుదల చేయడం జరిగింది

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. ఏదికాదు

**2. పరిపాలన సౌలభ్యం కోసం అడవులను మూడు రకాలుగా వర్గీకరించడం జరిగింది. ఇందులో కేటాయించిన ఫారెస్ట్ కు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**
1. ఈశాన్య రాష్ట్రాలు, గుజరాత్ లోని కొంత ప్రాంతం ఎక్కువ శాతం ఈ అడవులు కలవు.
2. చెట్లు నరకడానికి, పశువులు సంచరించడానికి ఏమాత్రం ఆటంకం ఉండదు.
3. ఈ అడవులు ప్రభుత్వ పరిరక్షణలో ఉంటాయి.
4. ఈ అడవులు 29 శాతం వరకు విస్తరించి ఉంటాయి.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,4 మాత్రమే 4. పైవన్నీ సరికానివి

**3. సామాజిక అడవులను ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభించడం జరిగింది?**
1. నాలుగో పంచవర్ష ప్రణాళిక కాలం
2. ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలం
3. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలం
4. ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలం

**4. 1988 నూతన జాతీయ అటవీ విధానం ఆధారంగా పీఠభూమి ప్రాంతాలలో ఎంత శాతం అడవులు ఉండాలి?**
1. 66% 2. 29%
3. 20% 4. 46%

**5. కునో నేషనల్ పార్క్ లో ప్రవేశపెట్టిన చిరుతలను పర్యవేక్షించడానికి జాతీయ అంతర్జాతీయ నిపుణుల స్టీరింగ్ కమిటీని ఏ తేదీ నియమించడం జరిగింది?**
1. మే 11 2023
2. మార్చి 11 2023 3. మే 25 2023
4. మార్చి 25 2023

**6. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. ప్రాజెక్ట్ క్రొకోడైల్-1975
2. ప్రాజెక్టు డాల్ఫిన్ -1997
3. ప్రాజెక్టు గొడవాన్ -2018
4. ఏదికాదు

**7. ప్రాజెక్టు మంచు చిరుతను భారత ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?**
1. 2009 జనవరి 20
2. 2010 జూన్ 5
3. 2011 జులై 12
4. 2012 అక్టోబర్ 29

**8. ప్రాజెక్ట్ రైనో కు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**
1. 1987 లో అస్సాంలో ప్రాజెక్ట్ రైనో పరిరక్షణ పథకాన్ని ప్రారంభించారు
2. ప్రపంచవ్యాప్తంగా ఒంటి కొమ్ము ఖడ్గ మృగలు 3,300 వరకు కలవు
3. ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 22న నిర్వహిస్తారు

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైన్వి

**9. రాబందు యొక్క శాస్త్రీయ నామం?**
1. హిమాలయన్ గ్రిఫిన్
2. జిప్స్ బెంగాలీన్సీస్ 3. రెడ్ హెడేడ్
4. ఈజీప్సియన్ రాబందు



**ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?**

**10. భారతదేశపు టైగర్ క్యాపిటల్ అని ఏ ప్రాంతాన్ని పేర్కొంటారు?**
1. నాగపూర్ 2. మధ్య ప్రదేశ్
3. మహారాష్ట్ర 4. మణిపూర్

**11. ప్రాజెక్టు టైగర్ స్వర్ణోత్సవాలను 2023 ఏప్రిల్ 9 న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది?**
1. కేరళ 2. తమిళనాడు
3. కర్ణాటక 4. ఆంధ్రప్రదేశ్

**12. వన్యప్రాణులు రక్షణ చట్టం 1972 లోని - ఏ సెక్షన్ ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు పులులు సంరక్షణ ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుంది?**
1. సెక్షన్ -22 2. సెక్షన్ 38
3. సెక్షన్ 66 4. సెక్షన్ 12

**13. క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. అటవీ ప్రాంత పరిరక్షణ చట్టం -1980
2. వాయు కాలుష్య నియంత్రణ, నివారణ చట్టం-1981
3. పర్యావరణ పరిరక్షణ చట్టం -1986
4. వన్యప్రాణి పరిరక్షణ సవరణ చట్టం -1990

**14. 1985 సంవత్సరం నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని జన్యు బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది?**
1. 43 2. 45
3. 40 4. 39

**15. IUCN అంచనా ప్రకారం ప్రపంచంలోని నాళిక కణజాలయుత జాతులలో ఎంత శాతం జాతులు ప్రమాద స్థితిలో ఉన్నాయని పేర్కొంది?**
1. 10% 2. 15%
3. 20% 4. 25%

**16. పర్యావరణ హక్కుల పరిరక్షణ కోసం మొదటిసారిగా స్టాక్ హొమ్ లో ఐక్యరాజ్యసమితి సదస్సును నిర్వహించిన సంవత్సరం?**
**1. 1972 2. 1992**
**3. 1997 4. 1999**

**17. అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ కలదు?**
1. మెక్సికో 2. ఫిలిపైన్స్
3. హైదరాబాద్ 4. జెనివా

**18. క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1. ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమాన్ని మొదటిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది
2. తొమ్మిది రక్షిత ప్రాంతాలలో 18,000 చ. కిమీ. విస్తీర్ణంలో ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమం ప్రారంభించారు
3. దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4% టైగర్ రిజర్వ్ ప్రాంతం కలదు
4. పైవన్నీ సరైనవి

**19. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. గ్లోబల్ టైగర్ ఫోరమ్ -1993
2. గ్లోబల్ టైగర్ ఇన్షియేటివ్ -2008
3. గ్లోబల్ టైగర్ రికవరీ ప్రోగ్రాం -2010
4. ఏదికాదు

**20. 2016లో భారతదేశ జీవవైవిధ్య పురస్కారం అందుకున్న పక్కే పులుల సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో కలదు?**
1. అరుణాచల్ ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
3. ఉత్తరప్రదేశ్ 4. గుజరాత్

**21. ప్రాజెక్ట్ ఎలిఫెంట్ అనే కార్యక్రమాన్ని ఈ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రారంభించడం జరిగింది?**
1. 7 వ పంచవర్ష ప్రణాళిక కాలం
2. 8 వ పంచవర్ష ప్రణాళిక కాలం
3. 9 వ పంచవర్ష ప్రణాళిక కాలం
4. 10 వ పంచవర్ష ప్రణాళిక కాలం

**22. అలీవ్ రిడ్లి తాబేలు ను రక్షించడానికి చేపట్టిన ఆపరేషన్ ఓలివియా అని కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో నిర్వహించారు?**
1. 1987 2. 1980
3. 1990 4. 1984

**23. ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?**
1. సెప్టెంబర్ 22 2. అక్టోబర్ 22
3. జూన్ 22 4. మే 22

**24. ప్రపంచ అటవీ దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?**
1. మార్చి 21 2. సెప్టెంబర్ 16
3. జూన్ 5 4. జులై 14

**25. రిజర్వ్ ఫారెస్ట్ కి సంబంధించి క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1. ప్రజలు ప్రవేశించడం నిషేధం
2. పశువులు సంచరించడం నిషేధం
3. కలప కోసం చెట్లను నరకడం నిషేధం
4. ప్రభుత్వ పరిరక్షణలో ఉంటుంది

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. పైవన్నీ సరైన్వి

**26. CPCB ప్రకారం అత్యధికంగా ఘన వ్యర్థ పదార్థాలను ఉత్పత్తి చేసే నగరాలు?**
1. ఢిల్లీ, ముంబై 2. చెన్నై, హైదరాబాద్
3. బెంగళూరు, చెన్నై 4. ఢిల్లీ,ఇండోర్

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. 1,4 మాత్రమే

**27. 2021 ఇండియన్ స్టేట్ ఫారెస్ట్ సర్వే రిపోర్ట్ ప్రకారం అత్యల్ప అటవీస్తీర్ణం కలిగిన రాష్ట్రాలు?**
1. హర్యానా, పంజాబ్, గోవా, సిక్కిం
2. హర్యానా, గోవా, ఒడిశా, మధ్య ప్రదేశ్
3. గోవా, పంజాబ్, ఒడిశా, కేరళ
4. పంజాబ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, గోవాజి

**28. సామాజిక అడవులు అనేటటువంటి కార్యక్రమాన్ని 1980-82 లో ఎన్ని జిల్లాల్లో అమలు చేయడం జరిగింది?**
1. 101 2. 108
3. 157 4. 95

**29. బ్రిటిష్ వారు తొలిసారిగా అటవీ విధానాన్ని ఎప్పుడు ప్రకటించారు?**
1. 1890 2. 1894
3. 1897 4. 1879

**30. భారతదేశంలో మొదటి క్రొకోడైల్ బ్యాంకు ను ఎక్కడ ఏర్పాటు చేయడం జరిగింది?**
1. బెంగళూరు 2. ఒడిశా
3. చెన్నై 4. ఉత్తర్ ప్రదేశ్

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)1 | 3)3 | 4)1 | 5)3 | 6)4 |
| 7)1 | 8)4 | 9)2 | 10)1 | 11)3 | 12)2 |
| 13)4 | 14)1 | 15)1 | 16)1 | 17)2 | 18)4 |
| 19)4 | 20)1 | 21)2 | 22)2 | 23)1 | 24)1 |
| 25)4 | 26)1 | 27)1 | 28)1 | | |
| 29)2 | 30)3 | | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్(suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued fom last week...)

**14.——— Punjab is ——— fertile state**
a) a b) an c) the
d) No article is needed

**15.We will go on holiday in —— summer**
a) a b) an c) the
d) No article is needed

**16. I can play ——— Chess.**
a) a b) an c) the
d) No article is needed

**17.Each boy should participate in ——— games**
a) a b) an c) the
d) No article is needed

**18.Raja Raj Chola is one of ——— greatest Chola Kings.**
a) a b) an c) the
d) No article is needed

**19.They all are going to ——— hospital to meet their mother.**
a) a b) an c) the
d) No article is needed

**20.I was born on ——— Wednesday**
a) a b) an c) the
d) No article is needed

**21.My father came to ——— college to enquire about my performance**
a) a b) an c) the
d) No article is needed

**22.Telugu is called———Italian of ——— East**
a) a b) an c) the
d) No article is needed

**23.——— man who is in blue pyjamas is my uncle**
a) a b) an c) the
d) No article is needed

**24.I told him ——— thousand times not to repeat —— mistake**
a) a, the b) a, an
c) the, a
d) No article is needed

**25.——— apples are good for health**
a) a b) an c) the
d) No article is needed

Key

| | | | | |
|---|---|---|---|---|
| 14. a | 15. a | 16. d | 17. c | 18. c |
| 19. c | 20. a | 21. c | 22. c | 23. c |
| 24. a | 25. d | | | |


**EXERCISE-4**

**01.Many freedom fighters used English to fight —— English**
a) a b) an c) the
d) No article is needed

**02.They knocked from ——— door to door**
a) a b) an c) the
d) No article is needed

**03.He feels as if he were —— Kalidasa**
a) a b) an c) the
d) No article is needed

**04.Did you read —— book ?**
a) a b) an c) the




## Articles

d) No article is needed

**05.Rohit is ——— IAS officer**
a) a b) an c) the
d) No article is needed

**06.Shakespeare is ——— greatest dramatic in English**
a) a b) an c) the
d) No article is needed

**07.—— more you talk —— less I understand**
a) a b) an
c) the
d) No article is needed, No article is needed

**08.——— French are fashionable**
a) a b) an
c) the d) No article is needed

**09.They sell oil at rupees 60 —— litre**
a) a b) an
c) the
d) No article is needed

**10.——— Japanese are very intelligent. They speak Japanese**
a) a b) an
c) the
d) No article is needed

**11.I met ——— one-eyed man on the road**
a) a b) an
c) the
d) No article is needed

**12.Mukhul was in ———— hurry**
a) a b) an
c) the
d) No article is needed

**13.Please bring me ——— sugar**
a) a b) an
c) the
d) No article is needed

**14.——— breakfast is my first meal of the day.**
a) a b) an
c) the
d) No article is needed

**15.He plays ——— guitar**
a) the b) an c) a
d) No article is needed

**16.The Poet and —— novelist were dead**
a) a b) an
c) the d) no article

**17.This is —— only medicine for that**
a) a b) an
c) the d) no article

**18.——' Tribune' is a popular daily in Punjab**
a) a b) an
c) the d) no article

**19.Kalidas is ——— Shakespeare of India**
a) a b) an
c) the d) no article

**20.He feels like —— Sachin !**
a) a b) an
c) the d) no article

**21.——— Rich should help ——— poor**
a) a, the b) an, a
c) the, the d) no article

**22.He reads —— Bible**
a) a b) an
c) the d) no article

**23.Do you read Vyasa's ——— Mahabharata**
a) a b) an
c) the d) no article

**24.——— Nile is the longest river in Egypt**
a) a b) an
c) the d) no article

**25.Twelve inches make —— foot**
a) a b) an
c) the d) no article

KEY

| | | | | |
|---|---|---|---|---|
| 01. c | 02. d | 03. a | 04. c | 05. b |
| 06. c | 07. b | 08. c | 09. a | 10. c |
| 11. a | 12. a | 13. d | 14. d | 15. a |
| 16. c | 17. c | 18. c | 19. c | 20. a |
| 21. c | 22. c | 23. a | 24. c | 25. a |

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



**యూజీసీ నెట్ - 2024 (జూన్ సెషన్) నోటిఫికేషన్**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2024 పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైంది. జూనియర్ రిసెర్చి ఫెలోషిప్, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు గాను ఈ పరీక్షను జూన్ 18న నిర్వహిస్తారు. ఈసారి మొత్తం 83 సబ్జెక్టులకు ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తారు. గతంలో కంప్యూటర్ ఆధారిత పరిక్ష (సిబిటి) ఉండేది.

**దరఖాస్తు తేదీలు**

దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు స్వీకరిస్తారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://ugcnet.nta.nic.in వెబ్‌సైట్ చూడొచ్చు.

**అర్హత:** 55% మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఓబీసీ- ఎన్‌సీఎల్/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ థర్డ్ జెండర్ కేటగిరీ అభ్యర్థులకు 50% మార్కులు ఉండాలి.

**యూజీసీ నెట్ 2024 సబ్జెక్టులు:**

అడల్ట్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, అరబ్ కల్చర్ అండ్ ఇస్లామిక్ స్టడీస్, అరబిక్, ఆర్కియాలజీ, అస్సామీ, బెంగాలీ, బోడో, బౌద్ధ, జైన, చైనీస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్, క్రిమినాలజీ, జాగ్రఫీ, ఎకనామిక్స్, ఇంగ్లిష్, హోం సైన్స్, హిస్టరీ, ఫోరెన్సిక్ సైన్స్, ఇండియన్ కల్చర్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లింగ్విస్టిక్స్, మ్యూజిక్, సైకాలజీ, లా, తదితర సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు.మొత్తం సబ్జెక్టుల సంఖ్య: 83

**వయోపరిమితి:**

జేఆర్ఎఫ్‌కు 01.06.2024 నాటికి 30 ఏళ్లు మించకూడదు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు గరిష్ఠ వయోపరిమితి లేదు.

**దరఖాస్తు ఫీజు:** జనరల్/ అన్‌రిజర్వ్‌డ్‌కు రూ.1150 జనరల్- ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ- ఎన్‌సీఎల్ రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్‌కు రూ.325.

**పరీక్ష విధానం:**

ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష విధానం ఉంటుంది. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలు, 100 మార్కులు, పేపర్-2లో 100 ప్రశ్నలు.. 200 మార్కులు కేటాయించారు. పరీక్షకు 3 గంటల వ్యవధి ఉంటుంది.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

హైదరాబాద్, సికింద్రాబాద్, జనగామ, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్, నల్గొండ, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, అమరావతి, అనంతపురం, చిత్తూరు, ఏలూరు, కాకినాడ, కర్నూలు, మచిలీపట్నం, మంగళగిరి, గుంటూరు, నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, సూరంపాలెం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.

**దరఖాస్తు విధానం :**

ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు :**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభతేదీ: ఏప్రిల్ 20, 2024
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 10, 2024
పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీ: మే 12, 2024
దరఖాస్తులకు సవరణ తేదీలు: మే 13 నుంచి 15 వరకు
పరీక్ష తేదీ: జూన్ 18, 2024

# DSC/TET ENGLISH PREPARATION PLAN

**టెట్, డీఎస్సీ పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా ఇంగ్లిష్‌లో వివిధ టాపిక్‌లు, వాటి వెయిటేజీల వివరాలు, వివిధ విభాగాల నుంచి ఎలాంటి ప్రశ్నలు వస్తున్నాయో గత వారం తెలుసుకున్నాం. మెథడాలజీలో వివిధ అంశాల వివరాలు ఈ వారం తెలుసుకుందాం..**

## METHODOLOGY :

### 1. Aspects of English :

ఈ unit లో history of english, family of languages, old, middle, modern English periodsలో జరిగిన మార్పులు, English stabilize కావటానికి దోహదపడిన మార్గాలు, nature of language, importance of english as a second language, principles of learning english i.e. behaviourists, cognitivists, psycholinguists, learning stages, important definitions, problems of learning english అంశాలను సన్నద్ధం కావాల్సి ఉంది.

**1. Macaulay wanted a class of people who should be :** (TS-TRT-2018)
1. British in blood and colour, but English in taste and in opinions.
2. British in taste and in opinions, but foreign in blood and colour.
3. Indian in blood and colour, but English in taste and in opinion.
4. Indian in blood and colour,taste and in opinion.

Answer : 3

**2. With the word 'the', 'earth', 'is' and 'round', we can make a statement - The earth is round and a question - "Is the earth round"?**
**The property of language mentioned here is :**
1. Culture and Transmission
2. Duality of structure
3. arbitariness
4. Creativity.

Answer : 2

### 2.Objectives of Teaching English :

అభ్యర్థులు ఈ టాపిక్‌లో functions of English in Education, Government Polices on teaching English, NCF-2005, CFTE-2006, NCFTE-2009, Objectives of Teaching English etc., అంశాల గురించి వివరంగా సన్నద్ధం కావాలి.

**1. NCERT was established in :**
1. 1961
2. 1971
3. 1963
4. 1973.

Answer : 1

### 3. Phonetics :

ఎక్కువ మంది అభ్యర్థులు క్లిష్టంగా, చదివేటపుడు అసహనానికి గురయ్యే టాపిక్ ఇది. ఇందులో clarity, fluency basic elements, phonemes, symbols, speech organs, consonant sounds, voiced, unvoiced, vowel sounds, single vowels, diphthongs, short vowel sounds, long vowel sounds, articulation of consonants, syllables, syllabification, silent letters, stress, intonation, rhythm, phonetic script etc., అంశాల పైన దృష్టి సారించాలి.

**1. Identify the word that has correct stress :** (TS - TET -2022)
1. Pi'votal
2. Vola'tile
3. 'diplomacy
4. Oppor'tunity.

Answer :1

### 4. Language Skills :

ఈ కాన్సెప్ట్‌లో LSRW Skills లోని ఏయే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలో తెలుసుకుందాం. Types of listening, hearing, listening తేడా, listening activities, speaking, speaking - activities, reading, factors of **hamper** speed, factors which help to read faster, types of reading, technique of reading, synthetic method, analytic methods, graphic reading, mechanics of writing, techniques of developing correct spelling, organization of writing, qualities of good handwriting, reference skills, use of dictionary and thesaurus తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

వీటితో పాటు graphic skills, psychomotor skills, receptive skills, productive skills ఏవో తెలుసుకోవాలి.

**1. When one is looking up for the departure of the train in the newspaper, one is :** (TS-TET-2016)
1. reading
2. looking for information
3. listening
4. skimming.

Answer : 3

### 5.Approaches, Methods and techniques :

ఈ యూనిట్‌లో approach, method, technique మధ్య తేడాలు, పోలికలు, నిర్వచనాలు, శాస్త్రవేత్తలు గురించి చదవాల్సి ఉంటుంది. S-O-S, Communicative approaches, Grammar Translation method, direct method, child-centered teaching, suggestopedia, total physical response, silent way, west's new method వీటియొక్క features, limitations, advantages మరియు techniques-their usages మీద పూర్తి అవగాహనతో పరీక్షకి సన్నద్ధం కావాలి.


**1. The General Service list of English words (GSL) is associated with :**
1. Bilingual method
2. Grammar Translation method
3. Dr. West's new method
4. Direct method.

Answer : 3

### 6. Teaching of Structures and Vocabulary items :

ఈ యూనిట్లో అభ్యర్థులు content words, structural words, homophones, homonyms, antonyms, synonyms, types of vocabulary i.e., active vocabular, recognition vocabulary, adhoc vocabulary, techniques of teaching vocabulary, functional grammar and usage దృష్టి సారించాలి.

**1.Choose the content word among the following :**
1. An
2. Was
3. Listening
4. To



### 7.Teaching Learning Material :

TLM authentic materials, audio materials, visual materials, audio-visual materials,
English language kit, OHP, computer Aided Instruction, English laboratory - usage మీద దృష్టి సారించాలి. Abbreviations, features కూడా నేర్చుకోవాలి.

**1.Choose the authentic material :**
1. Radio
2. Chalk Board
3. Flash Card
4. Bus ticket.

Answer : 4

### 8. Planning :

ఈ యూనిట్‌లో Planning-uses, long term plans, short term plans, planning progress, micro teaching, principle underlying microteaching, history of microteaching, micro teaching steps, teaching prose, language study, text study, composition, objectives of teaching prose, teaching poetry, objectives of teaching poetry, teaching supplementary readers, preparation of activity packs తదితర అంశాల మీద దృష్టి సారించాలి.

**1.Micro teaching is :** (TS-TET-2016)
1. an approach
2. a technique
3. a method
4. a device

Answer : 2

### 9. Curriculum and Textbook :

ఈ Unit లో భాగంగా అభ్యర్థులు curriculum and Syllabus తేడా, content organization - principles, selection, gradation, need for curriculum, need of a textbook, qualities of a good text book, construction knowledge, implications for curriculum, designing learning experiences, second language acquisition, learning resources textbooks, discourses, writing various discourses i.e., descriptive genre, expository genre, persuasive genre, narrative genre, analysis of a textbook అంశాలపై దృష్టి సారించాలి.

**1. The expanded form of "CD-ROM" is :**
1. Compact disc - Read on Memory
2. Compact disc - Read other memory.
3. Compact disc - Read only memory.
4. Compact disc - Read of Memory.

Answer : 3

### 10. Evaluation :

ఈ యూనిట్‌లో test, measurment, assessment, evaluation కి తేడా గమనించాలి. CCE, Tools and techniques of evaluation, types of evaluation, formative evaluation, summative evaluation and their differences, testing tools for formative and summative evaluations, types of tests i.e., achievement test, proficiency test, diagnostic test, placement test, aptitude test, allotment of marks for formative and summative assessments, assessment of learning, assessment as learning, assessment for learning, scholastic achievement test, Bloom's taxnomy 6 levels, characteristic of good tests i.e., validity, reliability types, testing the language skills, diary entries, portfolio, dialouge journals, blue print అంశాల పట్ల సంపూర్ణ అవగాహన సంపాదించాలి.

**1. The process of determining the changes in behaviour through instruction is :**
1. Test
2. Evaluation
3. Measurement
4. Assessment.

Answer : 2

2. One of the tools of Formative assessment is : TS-TET
1. Conventions of writing.
2. Reading comprehension.
3. Project work
4. Grammar.

Answer : 3



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# పదవ తరగతి తర్వాత విద్యావకాశాలు...



What is Next after Class 10th

**తెలుగు రాష్ట్రాలలో పదవ తరగతి ఫలితాలు వెలువడ్డాయి. తరువాత ఏం చదవాలనే దానిపై విద్యార్థులు దృష్టి సారించారు. తోటి స్నేహితులు తీసుకున్నారు కదా! అని ఆసక్తి లేకుండా ఏదో ఒక కోర్సులో జాయిన్ అయితే భవిష్యత్తు అయోమయంగా, గందరగోళంగా మారే ప్రమాదం ఉంది. పదో తరగతి తర్వాత ఏ కోర్సులు ఉంటాయి..ఏ కోర్సు తీసుకుంటే కెరీర్ బాగుంటుంది? ఏ రంగంలో ఎటువంటి అవకాశాలు ఉంటాయి? వంటి వివరాలు తెలుసుకుందాం...**

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ జీవితంలో కీలక దశలో ఉన్నారు. ఇపుడు విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలి. టీచర్లు, పెద్దల నుంచి సరైన సలహాలు, సూచనలు తీసుకొని అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. ముందుగా పదో తరగతి తర్వాత గల వివిధ కోర్సుల వివరాలు తెలుసుకుందాం...

**ఇంటర్మీడియట్**

పదో తరగతి తరువాత ఎక్కువమంది విద్యార్థులు ఎంచుకునే కోర్సు ఇంటర్మీడియట్. ఇంటర్ పూర్తి చేసి ఇంజనీర్ లేదా డాక్టర్ కావాలనేది చాలా మంది విద్యార్థుల కల. నేడు కార్పొరేట్ కళాశాలలు పెరిగిపోవటం వల్ల విద్య పూర్తిగా వ్యాపారీకరణ చెందింది ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపులు మాత్రమే ఆఫర్ చేస్తున్నాయి. ముందుగా ఇంటర్మీడియట్ తర్వాత గ్రూపులు వివరాలు తెలుసుకుందాం..

**ఇంటర్ గ్రూపులు-**

**ఎంపీసీ గ్రూపు:** ఇంజనీర్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకునే వారు ఇంటర్మీడియెట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఎంపీసీ గ్రూపులో చేరొచ్చు. ఇంటర్ తర్వాత ఐఐటీ–జేఈఈ, ఎంసెట్, వంటి ఎంట్రన్ రాసి ఇంజనీరింగ్ కాలేజీల్లో సీటు సంపాదించవచ్చు. లేదా బీఎస్సీ, ఎమ్మెస్సీ వంటి ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.


**బైపీసీ:** బైపీసీ గ్రూపులో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుంటాయి. వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే వారు ఎంచుకునే గ్రూప్ ఇది. బైపీసీ తర్వాత నీట్ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ అవవచ్చు.

**సీఈసీ, ఎంఈసీ:** సీఈసీ గ్రూపులో సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ఎంఈసీ గ్రూపులో మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ప్రస్తుత కార్పొరేట్ యుగంలో ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. వ్యాపార వ్యవహారాలు, గణాంకాల విశ్లేషణపై ఆసక్తి ఉన్నవారు సీఈసీ, ఎంఈసీ గ్రూపులను ఎంపిక చేసుకోవచ్చు. కామర్స్‌లో నైపుణ్యాలున్న వారు చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ వంటి ప్రొఫెనల్ కోర్సుల్లో రాణించేందుకు ఈ గ్రూపులు అనుకులమైనది.

**హెచ్ఈసీ:** హెచ్ఈసీ గ్రూపులో హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ సబ్జెక్టులుంటాయి. ఉన్నతవిద్య మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల (సివిల్స్, గ్రూప్స్) సన్నద్ధతకు ఈ గ్రూపు అనుకూలమైనది.

**పాలిటెక్నిక్**

పదవ తరగతి తరువాత విద్యార్థులకు త్వరగా ఉద్యోగం, ఉపాధి లభించాలంటే అన్నింటికన్నా సులువైన మార్గం పాలిటెక్నిక్ కోర్సు చేయడం. చిన్న వయసులోనే ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత సాంకేతిక విద్యకు ఈ కోర్సులు బలమైన పునాదులు వేస్తాయి. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఈ పరీక్షను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ నిర్వహిస్తోంది. ఇందులో సాధించిన ర్యాంకు ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్‌కండీషనింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (బీటెక్/బీఈ) కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. దీనికి ECET రాయాల్సి ఉంటుంది. డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు స్వయం ఉపాధిని కూడా పొందొచ్చు.




**అగ్రికల్చర్ పాలిటెక్నిక్**

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల కాల పరిమితి రెండేళ్లు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమాలలో ప్రవేశాలు పొందాలంటే పదో తరగతి మాత్రమే అర్హత. దీనికి అగ్రి పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ అర్హత పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల సంస్థలు వంటివాటిలో ఉద్యోగాలు లభిస్తాయి.

**ట్రిపుల్ఐటీలు**

ఇంటర్‌తోపాటు ఇంజినీరింగ్ విద్య ఆరేళ్లు ఉచితంగా చదువుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రిపుల్ఐటీలు ఉన్నాయి. పదో తరగతిలో సాధించిన గ్రేడ్ పాయింట్లు లేదా పరీక్షలో చూపిన ప్రతిభతో వీటిలో ప్రవేశాలు పొందవచ్చు.

**రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ....**

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదవవచ్చు. ప్రవేశపరీక్ష ఆధారంగా విద్యార్థులను వీటిలో చేర్చుకుంటున్నారు. వీటిలో ప్రవేశం లభిస్తే ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పిస్తారు.

**ఐటీఐ/ఇండస్ట్రియల్ ట్రైనింగ్**

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్‌లు సాంకేతిక రంగంలో శిక్షణ ఇస్తాయి. ఇవి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (డీజీఈటీ) పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. మూడు నెలల నుంచి మూడేళ్ల కాల పరిమితి గల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, టర్నర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్ తదితర కోర్సులు చదవవచ్చు. ఈ కోర్సులు పూర్తయ్యాక అప్రెంటీస్‌గా పనిచేయవచ్చు. ఈ విధమైన కోర్సులను పూర్తిచేసిన వారికి స్వయం ఉపాధి అవకాశాలతో పాటు రైల్వే, ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ తదితర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభ గల విద్యార్థులకు త్వరగా ఉపాధి పొందాలంటే సాంకేతిక విద్య అభ్యసించటం ఉత్తమ మార్గం. సాంకేతిక విద్య కోసం అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. అలాగే అనేక ప్రభుత్వ ఐటీఐలు కూడా ఉన్నాయి. ఒకేషనల్ కోర్సులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అందిస్తున్నారు.

**వొకేషనల్ కోర్సులు**

ఇంటర్మీడియెట్ వొకేషనల్ కోర్సులు రెండేళ్ల కాల వ్యవధిగల కోర్సులు. క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆఫీస్ అసిస్టెన్స్‌షిప్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్ వొకేషనల్ కోర్సుల్లో టెక్నికల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ సెకండియర్‌లో ప్రవేశం పొందవచ్చు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే అప్రెంటీస్ పరీక్ష రాసే అవకాశం ఈ కోర్సులు చదివిన ఐటీఐ విద్యార్థులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రైల్వేలు, గెయిల్, సెయిల్ వంటి భారీ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చు.

**పారామెడికల్ కోర్సులు**

వైద్య రంగంలో పారామెడికల్ కోర్టులకు విపరీతమైన డిమాండ్ ఉంది. పదవ తరగతి తర్వాత పారామెడికల్ కోర్సులలో డిప్లమా లేదా సర్టిఫికెట్ చేయడం ద్వారా సత్వరం ఉపాధి పొందవచ్చు. నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరవీ, ఆప్తాలజీ రేడియో థెరపీ, ఈసీజీ టెక్నాలజీ వంటి వాటిలో సర్టిఫికెట్ డిప్లమా కోర్సులు చేయవచ్చు.


**స్వయం ఉపాధి పథకాలు**

పదవ తరగతి తరువాత స్వల్ప కాల వ్యవధి గల అనేక స్వయం ఉపాధి ఉపాధి పథకాలను ప్రభుత్వం అందిస్తోంది. శ్రామిక విద్యాపీఠాలు,సెట్విన్ వంటి సంస్థలు అనేక స్వల్పకాలిక కోర్సులను అందిస్తున్నాయి వీటిలో మల్టీమీడియా, కాల్ సెంటర్ ట్రైనింగ్, ఆఫీస్ ఆటోమేషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ , ఫోటోగ్రఫీ, రేడియో అండ్ టీవీ మెకానిజం, సెల్ఫోన్ మెకానిజం, ఫొటోగ్రఫీ వంటి కోర్సులు ఉన్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా టైలరింగ్, బ్యూటీషియన్ సాఫ్ట్ టాయ్స్ తయారీ వంటి కోర్సులు కూడా ఉన్నాయి ఈ కోర్సులన్నీ స్వల్ప ఫీజుతోను మరికొన్ని ఉచితంగాను ప్రభుత్వం అందిస్తోంది, ఈ కోర్సులను అభ్యసించిన యువత వెంటనే స్వయం ఉపాధి ద్వారా జీవితంలో నిలదొక్కుకోవచ్చు,

తల్లిదండ్రులు వివిధ కోర్సులు, వాటికి గల భవిష్యత్తు అవకాశాలు (ఉద్యోగ, ఉపాధి అవకాశాలు) గురించి తెలుసుకుని, తమ పిల్లలకు వివరించి వారి ఆసక్తిని గమనించి, అభిరుచికి అనుగుణంగా సరైన కోర్సులో చేరిపిస్తే వారికి మంచి భవిష్యత్తును కల్పించిన వారు అవుతారు.



- డా ॥ వి.సతీష్




**కోర్సును ఎలా ఎంచుకోవాలి?**

కోర్సును ఎంచుకునే ముందు విద్యార్థులు తమ స్వీయ సామర్థ్యాలను విశ్లేషించుకోవాలి. ముందుగా ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి, ఆదిశగా అడుగు లేయాలి. ఒక సబ్జెక్టులో ఆసక్తి, ప్రావీణ్యం లేదనే కారణంతో ఇష్టం లేకుండా ఇంకో దాన్ని ఎంచుకోకూ డదు. ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉంటే ఎంపీసీని ఎంపికకోవచ్చు. బయాలజీని బాగా ఇష్టపడేవాళ్లు బైపీసీని ఎంచుకోవచ్చు కానీ మ్యాథ్స్‌పై భయంతో బైపీసీని తీసుకోకూడదు. సరైన కోర్సు ఎంపికలో ఈ క్రింది మూడు అంశాలు ముఖ్యమైనవి.

1. విద్యార్థి అభిరుచి 2. విద్యార్థి తెలివితేటలు
3. కుటుంబ ఆర్థిక పరిస్థితి

విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించి తమ ఆసక్తికి, అభిరుచిలకు అనుగుణంగా ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సరైన కోర్సును ఎంపిక చేసుకోవాలి.

APPSC Group -1 Prelims General Studies

# జనరల్ మెంటల్ ఎబిలిటి

ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3- 2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని జనరల్ మెంటల్ ఎబిలిటి,అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీ ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.

## పార్ట్ - ఎ


### జనరల్ మెంటల్ ఎబిలిటి, అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీస్

1. 800×8008×80008=A మరియు A లోని అన్ని అంకెల మొత్తం M అయితే $\sqrt{M}$ యొక్క విలువ ఎంత అవుతుంది?
   1. 8 2. 12 3. 3 4. 4

(2–3 ప్రశ్నలకు సూచనలు)

ఈ క్రిందన రెండు సంఖ్యా శ్రేణులు ఇవ్వబడ్డాయి. వాటిలో ఒకటి పూర్తయింది మరియు నిర్దిష్ట నమూనాను అనుసరించబడింది. పూర్తి సంఖ్యా శ్రేణి సిరీస్ యొక్క నమూనా ఆధారంగా వర్ణమాలలతో గుర్తించబడిన తప్పిపోయిన పదాలతో ఇతర సంఖ్యా శ్రేణులలో సమాధాన పదాన్ని కనుగొనండి.

2. క్రింది వాటిలో 'డి' స్థానంలో వచ్చు సంఖ్య ఏది?
   4 25 169 1009 5041 20161
   6 ఎ బి సి డి ఇ
   1. 7827 2. 8394
   3. 8401 4. 8514
3. క్రింది వాటిలో 'ఇ' స్థానంలో వచ్చు సంఖ్య ఏది?
   4 7.5 21.25 77.875 354.9375 1957.65625
   5 ఎ బి సి డి ఇ
   1. 2184.2 2. 2114.5
   3. 2282.5 4. 2419.4
4. అమిత్ వరుసగా మూడు రోజులు 66 కి.మీ. 88 కి.మీ. మరియు 110 కి.మీ. దూరం ప్రయాణించాలి. అతను మూడు రోజులలో సాధ్యమైనంత ఎక్కువ స్థిరమైన వేగంతో (కి.మీ./గం.లో) ప్రయాణిస్తే, పూర్ణాంక సంఖ్య గంటలలో ప్రతిరోజూ సంబంధిత దూరాలను అతను చేరుకుంటాడు. ప్రయాణాన్ని పూర్తి చేయడానికి అతనికి ఎన్ని గంటల సమయం పడుతుంది?
   1. 8 గంటలు 2. 12 గంటలు
   3. 22 గంటలు 4. 24 గంటలు.
5. pKq అంటే p+q
   pLq అంటే p-q
   pMq అంటే pxq
   pNq అంటే p/q అయితే
   ఈ క్రింది సమీకరణాలలో ఏది తప్పు?
   1. 5K3L4M6N2=- 4
   2. (8M7)M (7K5)L(6N3)N(3L2)=670
   3. 5K6L3M4N8=9.5
   4. 30N10K4M2L2=15
6. 'ఎన్' అను పైపు ఒక ట్యాంకును 1/4 గంటలో నింపగలదు. మరియు మరొక పైపు 'ఎమ్' 1/6 గంటలో నింపగలదు. ఖాళీ ట్యాంక్‌ను నింపడానికి రెండు పైపులు తెరవబడ్డాయి. అయితే 1/15 గంటల తర్వాత ట్యాంక్‌లో ఒక రంధ్రము ఏర్పడింది. కేవలం ఆ రంధ్రం మాత్రమే 1/12 గంటలో పూర్తి ట్యాంక్‌ను ఖాళీ చేస్తుంది. రాత్రి 9 గంటలకు రెండు పైపులు తెరిస్తే, ఏ సమయంలో ఆ ట్యాంక్ ఖాళీ అవుతుంది?
   1. 9.20 PM 2. 9.30 PM
   3. 9.25 PM 4. 9.40 PM
7. రజనీ దగ్గర ఒక డిజిటల్ వాచ్ ఉంది. అది 24 గంటల ఫార్మాట్‌లో సమయాన్ని చూపుతుంది. వాచ్‌లో ఇపుడు సమయం 23.45 కాగా 'ఎ' నిమిషాలను దాటిన తర్వాత మళ్ళీ నాలుగు పూర్ణ సంఖ్యలు ఎడమ నుండి కుడికి ఆరోహణలో అమర్చబడిన విధంగా వాచ్ సమయాన్ని చూపుతుంది. అయితే ఎ x ఎ విలువ ఎంత అవుతుంది?
   1. 7569 2. 8464
   3. 6724 4. 9604
8. E*F అనగా E అంటే F యొక్క కుమారుడు.
   E+F అనగా E అంటే F యొక్క తండ్రి
   E>F అనగా E అంటే F యొక్క కుమార్తె
   E<F అనగా E అంటే F యొక్క భార్య, అయితే H ని P యొక్క సోదరిగా పరిగణిస్తే, ఈ రెండు వ్యక్తీకరణలలో ఇవ్వబడిన సంబంధానికి సంబంధించి క్రింది వ్యక్తులలో ఎవరు దాయాదులు (First cousins) అవుతారు?
   Q>R<P+S మరియు M*H<I+J<K+L
   1. QH
   2. MS
   3. ML
   4. MK
9. ఒక హాస్టల్ గదిలో, ఐదుగురు వ్యక్తులు P,Q,R,S మరియు T ఒక నవల చదువుతారు. నవల మొదట చదివిన వ్యక్తి దానిని తరువాత R కి ఇస్తాడు. నవలను చివరగా చదివిన వ్యక్తి దానిని P నుండి తీసుకుంటాడు. T నవల చదివిన మొదటి లేదా చివరి వ్యక్తి కాదు. Q మరియు P మధ్య ఇద్దరు పాఠకులు ఉన్నారు. Q మరియు P మధ్య ఉన్న ఇద్దరు పాఠకులను అదే వరుస క్రమంలో గుర్తించండి.
   1. R మరియు S
   2. R మరియు T




   3. T మరియు S
   4. S మరియు T
10. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి
    1. ఒక వృత్తంలో సమబాహు త్రిభుజం అదే వృత్తంలోని ఇతర త్రిభుజాలతో పోలిస్తే గరిష్టవైశాల్యాన్ని కలిగి ఉంటుంది.
    2. సమబాహు త్రిభుజం యొక్క ఎత్తు 10 సెం.మీ. అయితే దాని వైశాల్యం 100root3/3 సెం.మీ.$^2$ ఉంటుంది.
    3. త్రిభుజం యొక్క మూడు భుజాలు 5,12 మరియు 13 సెం.మీ. అయితే త్రిభుజం యొక్క చుటుకొలత వ్యాసార్థం 2.5సెం.మీ. ఉంటుంది.
    4. స్కేలేన్ త్రిభుజం లో భుజాలు ఏవీ ఇతర భుజాలకు సమానంగా ఉండవు.
    పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి/ఏది సరైనది?
    1. 1,2 మరియు 3 మాత్రమే
    2. 1 2 మరియు 4 మాత్రమే
    3. 2,3 మరియు 4 మాత్రమే
    4. పైవన్నీ
11. 5తో భాగించబడినపుడు 4కి సమానమైన శేషం మిగిలిన అన్ని మూడు అంకెల సహజ సంఖ్యల మొత్తం XXYZA అయితే Y+Z విలువ ఎంత?
    1. 9 2. 2
    3. 14 4. 18

(12–15 ప్రశ్నలకు సూచనలు)

ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదివి క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

నందు మరియు మోహన్ తమ ఆపిల్ 6 సిరీస్ వాచీలను ఒక్కొక్కటి రూ. 42,000 చొప్పున కార్తీక్ మరియు గణేష్‌లకు విక్రయించాలని నిర్ణయించుకున్నారు. సి.పి.ని 25% పెంచడం ద్వారా రూ.42,000 అమ్మకం ధర వచ్చింది. నందు మొదటి రూ. 12,000 పై 10%, తదుపరి రూ. 16,000పై 8% మరియు మిగిలిన దానిపై 5% తగ్గింపును కొనుగోలుదారు కార్తీక్‌కు ఇవ్వగా మోహన్ తన కొనుగోలుదారు గణేష్‌కి మొదటి రూ.16,000పై 8%, తదుపరి రూ. 8,000 పై 7% మరియు మిగిలిన దానిపై 5% తగ్గింపును ఇచ్చెను. అయితే ఈ తగ్గింపులు షరతులకు లోబడి ఉంటాయి. కొనుగోలుదారులు సకాలంలో చెల్లింపు చేయడం విఫలమైతే ప్రతివారం ఆలస్యానికి తగ్గింపు 1% తగ్గుతుంది.

12. నందు మరియు మోహన్ సమయానికి అన్ని చెల్లింపులు పొందినట్లయితే, ఇద్దరిలో ఎక్కువ లాభం పొందుతున్న వ్యక్తి యొక్క లాభశాతం సుమారుగా ఎంత?
    1. 14% 2. 21%
    3. 17% 4. 9%
13. కార్తీక్ రెండవ మరియు మూడవ చెల్లింపులలో వరుసగా 1 మరియు 2 వారాల పాటు విఫలమైతే, వాచ్ అమ్మకంలో నందుకి వచ్చిన లాభం ఎంత?
    1. రూ. 5,480 2. రూ. 5,545
    3. రూ. 5,660 4. రూ. 5,740
14. గణేష్ ప్రతి చెల్లింపు చేయడానికి 2 వారాల పాటు విఫలమైతే వాచ్ అమ్మకంలో మోహన్‌కి వచ్చిన లాభం ఎంత?
    1. రూ. 5,400 2. రూ. 6,200
    3. రూ. 6,500 4. రూ. 6,800
15. ప్రతి చెల్లింపు చేయడానికి కొనుగోలుదారు ఇద్దరు ఒకవారం రోజుల పాటు విఫలమైతే నందు మరియు మోహన్‌ల లాభాలల్లో తేడా ఎంత?
    1. రూ. 440 2. రూ. 464
    3. రూ. 488 4. రూ. 520
16. మధు 2024 సంవత్సరంలో రూ. 78,000 ధరతో ఒక బైక్‌ను కొనుగోలు చేసాడు. ప్రతి సంవ త్సరం గడిచే కొద్దీ దాని విలువ తగ్గుతూపోతోంది. మొదటి సంవత్సరం 10%, మరుసటి సంవత్సరం 9.5%, మూడవ సంవత్సరం 9.0% బైక్ యొక్క అసలు ధర పై అన్ని శాతాలని వర్తింపజేసి, 2029వ సంవత్సరంలో దాని విలువ ఎంత అవుతుంది?
    1. రూ. 43,000 2. రూ. 42,000
    3. రూ. 42,500 4. రూ. 42,900
17. నీలిమ ప్రతిరోజు q సంఖ్యలో స్వీట్‌లను ఉత్పత్తి చేసే అగర్వాల్ స్వీట్ షాప్ నుండి p సంఖ్యలో స్వీట్‌లను ఆర్డర్ చేస్తుంది. ప్రతిరోజూ ఉత్పత్తి చేయబడిన మొత్తం స్వీట్లలో r% నాణ్యత తనిఖీలో విఫలమై పారవేయబడుతాయి. అయితే నీలిమ యొక్క ఆర్డర్ ఎన్ని రోజుల్లో పూర్తి అవుతుంది?
    1. p/100q(1-r)
    2. 100qr/p
    3. 100p/(100-r)q
    4. 100r/q(100-p)
18. ఒక కుటుంబంలో రవి, మధు, మహేష్, రఘు, ప్రవీణ్ అనే 5 మంది సభ్యులు ఉన్నారు. ప్రవీణ్ రఘు కంటే పొడుగ్గా ఉన్నాడు కానీ రఘు కన్నా లావుగా లేడు. మహేష్ రవి కంటే పొడుగ్గా ఉన్నాడు కానీ మధు కంటే పొట్టిగా ఉన్నాడు. రవి రఘు కంటే లావుగా ఉన్నాడు కానీ మధు కన్నా లావుగా లేడు. ప్రవీణ్ మహేష్ కంటే సన్నగా ఉన్నాడు మరియు మహేష్ రఘు కంటే సన్నగా ఉన్నాడు. ఆ కుటుంబ సభ్యుల బరువులను ఆరోహణ క్రమంలో (లావుగా ఉన్నవాళ్ళు మొదట మరియు సన్నగా ఉన్నవాళ్ళు చివర) ఉంచితే మధ్యలో ఎవరు వస్తారు?
    1. ప్రవీణ్ 2. రఘు
    3. మహేష్ 4. మధు

(19–21 ప్రశ్నల కోసం సూచనలు)

బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా రేస్‌లో కీర్తి, జోష్న, పల్లవి, రమ, శ్వేత పాల్గొన్నారు. వారు రేసులో 1 నుండి 5 వరకు వేర్వేరు ర్యాంకులను పొందారు (1 రేసులో వేగవంతమైనది మరియు 5 నెమ్మదిగా ఉన్నది).

ఈ క్రింది సమాచారం కూడా తెలిసింది –

1. కీర్తి ముందుగా రేసును ముగించిన వ్యక్తి కాదు.
2. పల్లవికి 5వ ర్యాంక్ రాలేదు, కానీ కీర్తి తర్వాత రేసును ముగించినది.
3. జోష్నా తర్వాత రమ రేసును ముగించినది.
4. కీర్తి మరియు శ్వేత ర్యాంకుల మొత్తం పల్లవి మరియు రమ ర్యాంకుల మొత్తానికి సమానం.

19. రేసులో పాల్గొన్న ఐదుగురు బాలికలలో, చివరికి రేసును ముగించిన వారు ఎవరు?
    1. శ్వేత 2. పల్లవి
    3. కీర్తి 4. రమ
20. శ్వేత మరియు పల్లవి ర్యాంకుల మొత్తం 8 అయితే, 4వ ర్యాంక్ ఎవరు సాధించారు?
    1. కీర్తి 2. రమ
    3. పల్లవి 4. శ్వేత
21. ఐదుగురు బాలికలలో పల్లవి తర్వాత రేసును ఎవరు పూర్తి చేసి ఉండరు?
    1. కీర్తి 2. రమ
    3. శ్వేత
    4. నిర్ణయించడం సాధ్యం కాదు.
22. పూజా మరియు అజయ్ వయస్సుల నిష్పత్తి 1:3. 8 సంవత్సరాల తర్వాత వారి వయస్సు నిష్పత్తి 1:2గా ఉంటుంది. ఎన్ని సంవత్సరాల క్రితం వారి వయస్సు నిష్పత్తి 1:5గా ఉండేది?
    1. 3 సం. 2. 4 సం.
    3. 5 సం. 4. 6 సం.
23. భాస్కర్ తన కుమార్తె కవితకు ఒక పిగ్గీ బ్యాంకు ను కొన్నాడు. కవిత తన డబ్బును పొదుపు చేయడం ప్రారంభించినది. 1 మార్చి, 2024 ఆమె రూ.1 ఆదా చేసింది మరియు మార్చి 2వ తేదీ నుండి ప్రతి రోజు ఆమె మునుపటి రోజు కంటే రూ. 1 ఎక్కువగా ఆదా చేసింది. 1 మార్చి, 2024 తర్వాత ఆమె చేసిన మొత్తం పొదుపు ఖచ్చితమైన స్క్వేర్‌గా ఉండే మొదటి తేదీని కనుగొనండి.
    1. 10 మార్చి 2024
    2. 26 మార్చి 2024
    3. 17 మార్చి, 2024
    4. 8 మార్చి 2024

# APPSC Group -1 Prelims General Studies

# జనరల్ మెంటల్ ఎబిలిటీ

24. జయ, దుకాణదారురాలు, మొదట్లో 'ఎన్' పెన్నులు ఉండేవి. ఒక కష్టమర్ ఎన్ నుండి 10% పెన్నులను కొనుగోలు చేసాడు. తర్వాత మరొక కష్టమర్ మిగిలిన పెన్నులలో 20% కొనుగోలు చేసాడు. ఆ తర్వాత మరొక కష్టమర్ మిగిలిన పెన్నులలో 25% కొనుగోలు చేసాడు. చివరగా, జయ తన దుకాణంలో 270 పెన్నులు మిగిలాయి. ఆమె దుకాణంలో మొదట్లో ఎన్ని పెన్నులు ఉన్నాయి?

1. 600   2. 450
3. 700   4. 500

25. 100 ప్రశ్నలతో కూడిన ప్రాథమిక పరీక్ష రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడినది. మాధురి ఆ పరీక్షలో పాల్గొని మరియు అందులోని అన్ని ప్రశ్నలను రాసింది. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఇవ్వబడుతుంది, తప్పు సమాధానానికి ఈ క్రింది విధంగా జరిమానా విధించబడుతుంది.

1. ఐదవ వంతు ప్రశ్నలకు 1/10 నెగెటివ్ మార్కులు ఉంటాయి.
2. పదో వంతు ప్రశ్నలకు 1/5 నెగెటివ్ మార్కులు ఉంటాయి.
3. మిగిలిన ప్రశ్నలకు 1/2 నెగెటివ్ మార్కులు ఉంటాయి.

అసలు ప్రయత్నించని ప్రశ్నలకు 0 మార్కులు ఉంటాయి. మాధురి సాధించిన గరిష్ట మరియు కనిష్ట మార్కులు వరుసగా ఎక్స్ మరియు వై అయితే అపుడు (ఎక్స్-వై)/17.375 విలువ :

1. 4   2. 6
3. 2   4. 8

26. ఒక తరగతి గదిలో ఒక ఉపాధ్యాయుడు సంఖ్యల కారకాల యొక్క ఉత్పత్తి, దాని అంకెల యొక్క కారకాంశాల మొత్తం, వంటి లక్షణం ఉన్న 2 అంకెల సంఖ్యలు ఎన్ని ఉనికిలో ఉన్నాయి అని అడిగారు. అపుడు అక్కడ ఉన్న విద్యార్థుల సమాధానం ఏమిటి?

1. 56   2. 63
3. 64   4. 72

27. కృష్ణ, సురేష్ మరియు రాఘవ కలిసి రూ. 15,000, రూ. 18,000 మరియు రూ. 20,000 ప్రారంభ పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభించారు. ఒక సంవత్సరం తర్వాత కృష్ణ మరియు సురేష్ తమ పెట్టుబడులను వరుసగా రూ. 5,000 ఉపసంహరించుకున్నారు. మరో ఏడాది తర్వాత కృష్ణ, సురేష్ మరియు రాఘవ వరుసగా 20%, 25% మరియు 40% చొప్పున తమ పెట్టుబడులను పెంచుకున్నారు. రాఘవ తన అదనపు పనికోసం వారికి వచ్చిన మొత్తం లాభంలో 20% పొందుతాడు మరియు మిగిలిన లాభం వారి పెట్టుబడుల ప్రకారం పంపిణీ చేయబడుతుంది అని నిర్ణయించబడినది. 3 సంవత్సరాల తర్వాత, వారికి లభించిన మొత్తం లాభం రూ. 53,400. రాఘవ పొందిన అదనపు లాభం మినహాయించబడితే, కృష్ణ, సురేష్ మరియు రాఘవ యొక్క లాభాల షేర్ల నిష్పత్తిని కనుగొనండి.

1. 56:63:53   2. 53:63:56
3. 59:63:56   4. 69:63:59

28. జాన్ వద్ద ఉన్న పిగ్గీ బ్యాంకులో 25 పైసలు, 50 పైసలు మరియు 1 రూపాయి నాణేలు ఉన్నాయి. అందులో మొత్తం 220 నాణేలు ఉన్నాయి మరియు పిగ్గీ బ్యాంకులో ఉన్న మొత్తం రూ. 160. 25 పైసల నాణేలు కంటే 1 రూపాయి నాణేలు మూడురెట్లు ఎక్కువ ఉంటే, పిగ్గీ బ్యాంకులో ఉన్న 50 పైసల నాణేల సంఖ్య ఎంత?

1. 45   2. 40
3. 60   4. 80

29. శేఖర్ 3:2 నిష్పత్తిలో భాస్కర్‌కు 20 లీటర్ల పాలు మరియు నీరు కలిగిన ద్రవాన్ని పంపిణీ చేసాడు. భాస్కర్ అందులో నుండి 10 లీటర్లు తీసివేసి, దాని స్థానంలో స్వచ్ఛమైన పాలను కలిపి మరియు దానిని కార్తీక్‌కు అందించాడు మరియు కార్తీక్ ఈ విధానాన్ని పునరావృతం చేసి వరుణ్‌కు అందించాడు. వరుణ్ అందుకున్న ద్రావణంలో పాలు మరియు నీటి నిష్పత్తి ఎంత?

1. 3:2   2. 4:1
3. 7:3   4. 9:1


30. కొత్త సంవత్సరం పార్టీలో మొత్తం అతిథులలో 60% మంది మహిళలు. 80% మంది అతిథులు వివాహిత జంటలు (భార్యాభర్తల జంటగా ఉంటారు) మరియు మిగిలిన వారు అవివాహితులు అయితే, ఈ క్రింది వాంగ్మూలాలలో ఏవి సరైనవి?

1. పురుషులందరూ వివాహితులే
2. 30% కంటే ఎక్కువ మంది మహిళలు అవివాహితులు

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ
4. 1 మరియు 2 రెండూ కాదు.

31. ఒక వంటగది యొక్క రాక్‌లో ఆరు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి. ఎరుపు పెట్టె నీలం పెట్టె పైన ఉంది. ఊదారంగు పెట్టె నలుపు మరియు ఆకుపచ్చ పెట్టెల మధ్య ఉంది. పసుపు పెట్టె ఎరుపు మరియు నలుపు పెట్టెల మధ్య ఉంది.




పెట్టెలు పై నుండి కిందికి 1 నుండి 6 వరకు లెక్కించబడితే, ఆకుపచ్చ మరియు ఎరుపు పెట్టె స్థానం మధ్య వ్యత్యాసం 'డి'. అయితే డి 3/2 విలువ ఎంత?

1. 4   2. 13.5
3. 0.5   4. 32

32. ఒక ఛాయాచిత్రంలో ఉన్న అబ్బాయిని చూపిస్తూ భార్గవ్ ఇలా అన్నాడు. ఎడమవైపు కూర్చున్న అబ్బాయి నా తమ్ముడి నానమ్మ ఒక్కగానొక్క కొడుకు భార్య కొడుకు. ఫోటోలో ఉన్న అబ్బాయికి మరియు భార్గవ్‌కి మధ్య సంబంధం ఏమిటి?

1. సోదరులు
2. మేనల్లుడు మరియు మామ
3. ఇద్దరూ దాయాదులు
4. తండ్రి సోదరులు.

33. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :

1. అన్ని వైపులా సమానంగా ఉండే సమాంతర చతుర్భుజం రాంబస్ అవుతుంది.
2. అన్ని రాంబస్‌లు సమాంతర చతుర్భుజాలు, కానీ అన్నీ సమాంతర చతుర్భుజాలు రాంబస్‌లు కావు.
3. రాంబస్ చతురస్రంగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు కాని అన్ని చతురస్రాలు రాంబస్‌లు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

34. వైర్లను బిగించడానికి ఒక ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ 50 మీటర్ల ఎత్తు ఉన్న స్తంభంపైకి ఎక్కాలి. మొదటి నిమిషంలో 5 మీటర్లు పైకి ఎగబాకగా, తర్వాత నిమిషంలో 2 మీటర్ల మేర కిందకు జారిపోయాడు. అతను పోల్ పైకి చేరేవరకు అదే విధానాన్ని పునరావృతం చేసాడు. అయితే అతను 24వ నిమిషంలో ఎంత ఎత్తులో ఉంటాడు మరియు పోల్ పైకి చేరుకోవటానికి అతను ఎన్నిసార్లు పైకి వెళ్లాలి?

1. 41 మీటర్లు, 12
2. 39 మీటర్లు, 11
3. 36 మీటర్లు, 16
4. 42 మీటర్లు, 18

35. సందీప్ కొంత మొత్తాన్ని రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాడు. ఇది 5% పి.ఎ. సమ్మేళనం వడ్డీని (సంవత్సరానికి వడ్డీ కలిపే పద్ధతిలో) అందిస్తుంది మరియు ఆ మొత్తంలో 50%కి సమానమైన మొత్తాన్ని రిలయన్స్ జియోలో పెట్టుబడి పెట్టాడు. ఇది 10%పి.ఎ. సమ్మేళనం వడ్డీని (సంవత్సరానికి వడ్డీ కలిపే పద్ధతిలో) అందిస్తుంది. రెండు కంపెనీలకు పెట్టుబడి వ్యవధి 2 సంవత్సరాలు. ఆ రెండు కంపెనీల నుండి పొందిన మొత్తానికి మధ్య వ్యత్యాసం రూ. 6,965 అయితే, ఆ రెండు కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన మొత్తాలకి మధ్య తేడా ఎంత?

1. రూ. 7,000   2. రూ. 8,400
3. రూ. 7,900   4. రూ. 6,600

36. కల్పన ప్రాజెక్టు రిపోర్ట్‌లో 40 పేజీలు ఉన్నాయి. ఒక్కో పంక్తిలో 80 అక్షరాలతో 75 లైన్లు ఉన్నాయి. ఒకవేళ పంక్తులు సంఖ్యను 70కి తగ్గించి, అక్షరాల సంఖ్య ఒక్కో పంక్తికి 95కి పెంచినపుడు, ఆ రిపోర్టు యొక్క పేజీల సంఖ్యలో వచ్చిన మార్పు సుమారుగా ఎంత?

1. -7.5%   2. -10%
3. -12%   4. -14%

37. ఒక పెయింటింగ్ పనికోసం ఎ,బి మరియు సిలను ఎంచుకున్నారు. ఎ మరియు బి కలిసి పని చేస్తే 12 రోజులలో పని చేయవచ్చు. బి మరియు సి అదే పనిని 8 రోజులలో చేయగలరు. ఎ మరియు సి లు 16 రోజులలో చేయగలరు. అలాంటపుడు పని పూర్తి చేయడానికి అందరూ కలిసి పని చేస్తే ఎంత కాలం పడుతుంది?

1. 3 7/13 రోజులు
2. 7 7/13 రోజులు   3. 3 7/12 రోజులు
4. 7 5/13 రోజులు

38. ENTRANCE అనే పదంలోని అన్ని అచ్చులు ఎప్పుడూ కలిసి రాసే విధంగా అక్షరాలు అమర్చబడ్డాయి. మరి ఇటువంటి పదం వ్రాయడానికి ఎన్ని మార్గాలు సాధ్యమవుతాయి?

1. 1080   2. 1440
3. 1384   4. 1526

39. 12 జూన్, 2024 బుధవారం అయితే 19 నవంబర్, 2024న వారంలో ఏ రోజు అవుతుంది?

1. బుధవారం   2. సోమవారం
3. గురువారం   4. మంగళవారం

40. ఉమేష్ ఒక బస్టాండ్‌లో వాయువ్య దిశలో నిలబడి ఉన్నాడు. అప్పుడు అతను 135 డిగ్రీల అపసవ్య దిశలో తిరుగుతాడు. ఆ తర్వాత అతను 45 డిగ్రీల అపసవ్యదిశలో తిరుగుతాడు. అతను చివరకు 90 డిగ్రీల సవ్యదిశలో తిరుగుతాడు. అతను ఇపుడు ఏ దిశలో ఉన్నాడు.

1. వాయువ్య   2. నైరుతి
3. ఈశాన్య   4. ఆగ్నేయ

41. 8.92×4.15×7.69×?=1565.67631 అయితే ? స్థానంలో వచ్చు విలువ ఎంత?

1. 6.18   2. 4.96
3. 4.84   4. 5.5

42. పవన్ 5 సబ్జెక్టులలో పరీక్షకు హాజరయ్యాడు. ప్రతి సబ్జెక్టుకు గరిష్ట మార్కులు ఒకే విధంగా ఉంటాయి. ఈ 5 సబ్జెక్టులలో అతని మార్కులు 4:5:6:7:8 నిష్పత్తిలో ఉన్నాయి మరియు మొత్తంగా అతను 60% స్కోర్ చేసాడు. అతను ఎన్ని సబ్జెక్టులలో గరిష్ట మార్కులలో 50% కంటే తక్కువ స్కోర్ చేసాడు?

1. 1   2. 2
3. 3   4. 4

43. 'కె' ప్రశ్నలు ఉన్న ఫారమ్-ఎని పూర్తి చేయడానికి మధుకు 2టి నిమిషాలు పడుతుంది మరియు కె/2 ప్రశ్నలు ఉన్న ఫారమ్-బి ని పూర్తి చేయడానికి 3టి నిమిషాలు పడుతుంది. మధు అన్ని ప్రశ్నలకు సమాధానమిస్తే, అతను ఫారమ్-ఎ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి తీసుకునే సగటు కంటే ఫారమ్-బి ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సగటున ఎంత ఎక్కువ సమయం తీసుకుంటాడు?

1. 2టికె   2. 8 టి/కె
3. 4 టి/కె   4. టి/కె

44. ఒక ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ తన క్లాస్ రూమ్‌లో ఔషధ పదార్థం యొక్క అర్ధాయువు అంటే ఆ పదార్థం దానిలో సగం మాత్రమే అయ్యే సమయ వ్యవధి అని నిర్వచించారు. అడ్రినలిన్ ఔషధం యొక్క అర్ధాయువు 800 సంవత్సరాలు అయితే, 3200 సంవత్సరాల తర్వాత 1200 గ్రాముల అడ్రినలిన్ 'ఎక్స్' గ్రాములు అవుతుంది. క్రింది వాటిలో 'ఎక్స్' లోని అన్ని అంకెల మొత్తానికి సాధ్యమయ్యే విలువ ఏది?

1. 12   2. 28.5
3. 22.5   4. 37.5

45. చంద్ర గందరగోళంలో ఉన్న ఒక టైపిస్ట్. 600 నుండి 799 వరకు ఉన్న సంఖ్యలను టైప్ చేస్తున్నపుడు (రెండూ కలుపుకొని) అతను 6 టైప్ చేయాల్సిన చోట 8 అని టైప్ చేసాడు. అపుడు అతను 8 సంఖ్యను టైప్ చేసిన మొత్తం సంఖ్య :

1. 180   2. 230
3. 320   4. 300

46. ఈ క్రింది ఇవ్వబడిన శ్రేణిలో తప్పుగా ఉన్న అంకెను గుర్తించండి :

193, 140, 97, 62, 35, 16, 5

1. 62   2. 97
3. 140   4. 193

47. గణేష్ తన పొదుపు రూ. 1,26, 588లో 50% అయోధ్య ట్రస్ట్‌కి విరాళంగా ఇచ్చాడు మరియు మిగిలిన మొత్తాన్ని సంవత్సరానికి 10% చక్రవడ్డీకి, విడివిడిగా తన పిల్లలు కృష్ణ మరియు వేదల కోసం పెట్టుబడి పెట్టారు. 18 సంవత్సరాలు నిండిన తరువాత, వారు ఇద్దరు ఆ ఒకే మొత్తాన్ని అందుకుంటారు. కృష్ణ యొక్క వయస్సు 11 సంవత్సరాలు. అపుడు వేద కోసం తప్పనిసరిగా పెట్టుబడి పెట్టిన మొత్తం :

1. రూ. 28,204   2. రూ. 28,640
3. రూ. 26,840   4. రూ. 28,460

### జవాబులు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)3 | 3)4 | 4)2 | 5)4 | 6)1 |
| 7)4 | 8)2 | 9)2 | 10)2 | 11)2 | 12)3 |
| 13)3 | 14)3 | 15)1 | 16)4 | 17)3 | 18)1 |
| 19)1 | 20)2 | 21)1 | 22)2 | 23)4 | 24)4 |
| 25)4 | 26)2 | 27)3 | 28)3 | 29)4 | 30)3 |
| 31)4 | 32)1 | 33)4 | 34)3 | 35)1 | 36)3 |
| 37)4 | 38)1 | 39)4 | 40)2 | 41)4 | 42)1 |
| 43)3 | 44)1 | 45)1 | 46)4 | 47)2 | |

# పోటీ పరీక్షల ప్రత్యేకం — APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams — కరెంట్ అఫైర్స్

**1. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది?**
ఎ. జనవరి 5 బి. ఫిబ్రవరి 28
సి. ఆగష్టు 23 డి. జూన్ 25

**2. 108వ ఇండియా సైన్స్ కాంగ్రెస్ ఎక్కడ జరిగింది?**
ఎ. నాగపూర్ బి. రాజస్థాన్
సి. గుజరాత్ డి. ఆంధ్రప్రదేశ్

**3. ఏ వాహన నౌక ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు?**
ఎ. జిఎస్ఎల్వి-ఎఫ్12
బి. పిఎస్ఎల్వి-సి54 సి. ఎల్విఎమ్3-ఎమ్4
డి. ఎస్ఎస్ఎల్వి-డి2

**4. చంద్రయాన్-3 మిషన్ డైరెక్టర్ ఎవరు పనిచేసారు?**
ఎ. పనన్ బి. మోహన్ కుమార్
సి. వీరముత్తు వేల్ డి. రవిసమీర్

**5. ఏ వాహన నౌక ద్వారా భారత్ తొలి సౌర పరిశీలన ఉపగ్రహం ఆదిత్య ఎల్-1ను నిర్ణీత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు?**
ఎ. పిఎస్ఎల్వి-సి54
బి. పిఎస్ఎల్వి-సి55 సి. పిఎస్ఎల్వి-సి56
డి. పిఎస్ఎల్వి-సి57

**6. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఉపగ్రహం జ్యూపిటర్ 3ని ప్రయోగించిన అంతరిక్ష సంస్థ ఏది?**
ఎ. నాసా బి. ఇస్రో
సి. ఇఎస్ఏ డి. స్పేస్-ఎక్స్

**7. ఏఐ ఆధారిత కామికేజ్ డ్రోన్‌ను ఎవరు రూపొందించారు?**
ఎ. ఐఐటి మద్రాసు బి. ఐఐటి కాన్పూర్
సి. ఐఐటి గౌహతి డి. ఐఐటి ముంబాయి

**8. దివ్యాంగుల కోసం స్వరాజ్ ఎబిలిటీ పేరుతో వెబ్ పోర్టల్‌ను అభివృద్ధి చేసింది?**
ఎ. ఐఐటి హైదరాబాద్ బి. ఐఐటి మద్రాసు
సి. ఐఐటి గౌహతి డి. ఐఐటి బొంబాయి

**9. నూర్-3 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది?**
ఎ. ఇజ్రాయేల్ బి. సింగపూర్
సి. ఇరాక్ డి. చైనా


**10. ప్రపంచంలోనే మొదటిసారిగా మీథేన్ లిక్విడ్ స్పేస్ రాకెట్‌ను ప్రయోగించిన దేశం ఏది?**
ఎ. అమెరికా బి. రష్యా
సి. చైనా డి. జపాన్

**11. ప్రళయ్ క్షిపణిని అభివృద్ధి చేసిన సంస్థ?**
ఎ. ఇస్రో బి. బిడిఎల్
సి. డిఆర్‌డిఓ డి. హెచ్‌ఏఎల్

**12. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం ఇండియా ర్యాంక్ ఎంత?**
ఎ. 25 బి. 40
సి. 30 డి. 50.

**13. వన్ వీక్-వన్ లాబ్ అనే ప్రోగ్రామ్‌ను ఎవరు నిర్వహించారు?**
1. సిఎస్ఐఆర్ బి. డిఆర్‌డిఓ
సి. నాసా డి. ఇస్రో

**14. ఫస్ట్ 3డి ప్రింటెడ్ పోస్ట్ ఆఫీస్ ఇండియాలో ఎక్కడ ప్రారంభించారు?**
ఎ. హైదరాబాద్ బి. బెంగుళూరు
సి. విజయవాడ డి. ఢిల్లీ




**15. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోస్టాఫీస్ ఎక్కడ ఉంది?**
ఎ. జమ్మూ & కాశ్మీర్ బి. కజికిస్థాన్
సి. హిమాచల్ ప్రదేశ్ డి. జపాన్

**16. మానవ సహాయం లేకుండా అత్యంత పొడవైన మార్టిన్ నావిగేషన్ కోసం రికార్డు సృష్టించిన నాసా రోవర్ ఏది?**
ఎ. స్పిరిట్ బి. క్యూరియాసిటీ
సి. పర్‌జర్వెన్స్ డి. ఆపర్చ్యునిటీ

**17. భారతదేశంలోని ఏ కంపెనీ భూకంప హెచ్చరికల వ్యవస్థను అభివృద్ధి చేసింది?**
ఎ. ఎయిర్‌టెల్ బి. మెటా
సి. ఆపిల్ డి. గూగుల్

**18. భారతదేశంలో తొలిసారిగా డ్రైవర్ లేకుండా వాహనాలను నడిపే సాంకేతికతపై ప్రయోగాలు చేసింది?**
ఎ. ఐఐటి ఖరగ్‌పూర్ బి. ఐఐటి హైదరాబాద్
సి. ఐఐటి మద్రాసు డి. ఐఐటి గోరఖ్‌పూర్

**19. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో క్రోమ్ బుక్‌లను తయారు చేయటానికి గూగుల్‌తో ఏ కంపెనీ సహకరిస్తున్నది?**
ఎ. గూగుల్ బి. లెనోవో
సి. డెల్ డి. హెచ్‌పి

**20. పిఎస్ఎల్వి సి-56 ద్వారా ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన డిఎస్-సార్ శాటిలైట్ ఏ దేశానికి సంబంధించినది?**
ఎ. ఇండియా బి. రష్యా
సి. సింగపూర్ డి. ఫ్రాన్స్

**21. స్టార్ట్ (స్పేస్ & సైన్స్ & టెక్నాలజీ ఎవేర్‌నెస్ ట్రైనింగ్) అనే శిక్షణా కార్యక్రమాన్ని ఏ సంస్థ ప్రారంభించింది?**
ఎ. నాసా బి. ఇస్రో
సి. డిఆర్‌డిఓ డి. పైవన్నీ

**22. భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న చంద్రుని వంటి సహజ ఉపగ్రహంనకు ఏమని పేరు పెట్టారు?**
ఎ. 2022 ఎఫ్‌డబ్ల్యు 13
బి. 2023 ఎఫ్‌డబ్ల్యు 13
సి. 2024 ఎఫ్‌డబ్ల్యు 13
డి. 2021 ఎఫ్‌డబ్ల్యు 13

**23. చాట్ జిపిటి ఏ కంప్యూటర్ భాషలో పనిచేస్తుంది?**
ఎ. పైథాన్ బి. జావా
సి. సిబుబు డి. ఒరాకిల్

**24. మొట్టమొదటి అరబ్ యాత్రికురాలిగా ఇటీవల ఎవరు రికార్డు సృష్టించారు?**
ఎ. రమ్యా నాహ్ బర్నాని బి. సుల్తానా
సి. రజియాబేగం డి. హసీనా బేగం

**25. జెయుఐసిఇ (జ్యూస్) మిషన్ పూర్తి పేరు ఏమిటి?**
ఎ. జూపిటర్ ఐసీ మూన్స్ ఎక్స్‌ప్లోరర్
బి. జూపిటర్ ఇండెక్స్ ఎక్స్‌ప్లోరర్
సి. జూపిటర్ ఐసీ సన్స్ ఎక్స్‌ప్లోరర్
డి. జూపిటర్ ఎక్స్‌ప్లోరర్

**జవాబులు :**

1)సి, 2)ఎ, 3)సి, 4)బి, 5)డి, 6)డి, 7)బి, 8)ఎ, 9)బి, 10)సి, 11)సి, 12)బి, 13)ఎ, 14)బి, 15)సి, 16)సి, 17)డి, 18)బి, 19)డి, 20)సి, 21)బి, 22)బి, 23)ఎ, 24)ఎ, 25)ఎ

# విద్య, ఉద్యోగ సమాచారం

**JEE అడ్వాన్స్డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభం..**

జేఈఈ మెయిన్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 56 మంది 100 పర్సంటైల్ స్కోరు సాధించగా, వీరిలో 22 మంది తెలుగు విద్యార్థులే ఉండటంవిశేషం. జేఈఈ అడ్వాన్స్డ్ 2024 రిజిస్ట్రేషన్లు ప్రారంభ మయ్యాయి. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణత సాధించిన 2.50 లక్షల మంది అభ్యర్థులకి జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష రాసేందుకు అవకాశం ఉంటుంది.

ఈ పరీక్షకు ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 17 నుంచి 26 వరకు అడ్మిట్ కార్డులను అందుబాటులో ఉంచుతారు. మే 26న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ -1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2 పరీక్షలు నిర్వహిస్తారు. జేఈఈ అడ్వాన్స్డ్ 2024 ఫలితాలను జూన్ 9వ తేదీన విడుదల చేస్తారు.

**దరఖాస్తు విధానం:**

మొదట అభ్యర్థులు https://jeeadv.ac.in అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. తరువాత రిజిస్ట్రేషన్ లింక్‌పై క్లిక్ చేయాలి. ఒక కొత్త విండో ఓపెన్ అవుతుంది. ఇచ్చిన ఫామ్‌లో మీ వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి.. మీ అప్లికేషన్‌ను సమర్పించాలి. తరువాత అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవాలి.

**తెలంగాణ ఇంటర్ మార్కుల మెమోలు విడుదల..**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ 24 న విడుదలైనాయి. తెలంగాణ ఇంటర్ మార్కుల షార్ట్ మెమోలను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 62 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో 2.87 లక్షల మంది, ద్వితీయ సంవత్సరంలో 3.22 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ నమోదు చేయడం ద్వారా షార్ట్ మెమో పొందొచ్చు.

**ఏపీ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ ఫలితాలు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలైనాయి. విద్యార్థుల మార్కుల జాబితాలు స్టడీ కేంద్రాల్లో తీసుకోవాలి. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలకు 32,581 మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 73,550 మంది విద్యార్థులు హాజరవ్వగా 10వ తరగతిలో 18,185 మంది (55.81శాతం) మంది.. ఇంటర్‌లో 48,377 మంది (65.77శాతం) ఉత్తీర్ణత సాధించారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరానికి పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు మే 3 న ప్రారంభమై మే 10 వరకు జరుగుతాయి.

**ఏపీ సెట్ 2024 హాల్‌టికెట్లు ...**

ఏపీ సెట్-2024 హాల్ టికెట్లు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://apset.net.in నుంచి ఈ-మెయిల్ ఐడీ లేదా మొబైల్ నెంబర్, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్‌టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏపీ సెట్ 2024 పరీక్షను ఏప్రిల్ 28వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని కాలేజీలు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ లెక్చరర్లుగా ఉద్యోగాలు పొందాలంటే ఏపీ సెట్ అర్హత తప్పనిసరి.

**ఏపీ సెట్ 2024 పరీక్ష విధానం :**

ఏపీ సెట్ పరీక్షను రెండు పేపర్లలో నిర్వహిస్తారు. పేపర్-1 జనరల్ స్టడీస్, టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్ అంశాలపై ప్రశ్నలుంటాయి. పేపర్- 2 లో సబ్జెక్ట్ స్పెషలైజేషన్‌లో ఉంటుంది.

సెట్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఒకటే రోజున పరీక్షను రెండు సెషన్లలో నిర్వహిస్తారు. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు,. పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులుంటాయి. ఏపీ సెట్ 2024 పరీక్ష వ్యవధి 3 గంటలు.

ఏపీలోని విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి, కడప, కర్నూలు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు.

**ఏపీ 10వ తరగతి ఫలితాలు ...**

ఏపీ పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ 22 విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు 100 శాతం, 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. ఆకుల వెంకట నాగసాయి మనస్వి 600 మార్కులకు 599 మార్కులతో రికార్డ్ సృష్టించారు. సెకండ్ లాంగ్వేజ్‌లో 99 మార్కులు వచ్చాయి. మిగిలిన సబ్జెక్టుల్లో 100కి 100 మార్కులు వచ్చాయి.

**తెలంగాణలో 91.31శాతం ఉత్తీర్ణత**


తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాల్లో 91.31శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 93.23 శాతం, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.

**ఇకపై ఏడాదికి రెండుసార్లు 10, 12వ తరగతి పరీక్షలు..!**

సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు పరీక్షలను ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానానికి అనుగుణంగా సీబీఎస్ఈ పరీక్షల్లో మార్పులు తేవాలని ఇస్రో మాజీ చైర్మన్ కే కస్తూరి రంగన్ సారథ్యంలోని నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ ముసాయిదా కమిటీ సూచించింది.

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ



## తెలంగాణ వ్యవసాయం

**1. తెలంగాణ రాష్ట్రంలో పసుపుబోర్డును ఏర్పాటు చేయాలని ఇటీవల ఏ జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు?**
1. ఆదిలాబాద్ 2. నిజామాబాద్
3. నిర్మల్ 4. కామారెడ్డి

**2. క్రింది వాటిని జతపరుచుము**

| మండలం | ప్రధాన కార్యాలయం |
|---|---|
| 1. ఉత్తర తెలంగాణ | ఎ. చింతపల్లి |
| 2. మధ్య తెలంగాణ | బి. పాలెం |
| 3. దక్షిణ తెలంగాణ | సి. వరంగల్ |
| 4. గిరిజన ప్రాంతం | డి. జగిత్యాల |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**3. క్రింది వాటిలో సరైన అంశాలను పరిశీలింపుము**
ఎ. 'అడ్‌సాలి' కాలపు చెరుకు పంట నిజామాబాద్ జిల్లాలో పండిస్తున్నారు.
బి.చెఱుకు పంటకు వచ్చే వ్యాధిని 'ఎర్రతెగులు' అంటారు.
సి. చెఱుకు పంటకాలం 11 నుండి 12 నెలలు
డి. చెఱుకు అన్ని కాలాల్లో పండిస్తున్నారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**4. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - రబీ కాలంలో పండుచున్న ముఖ్యమైన పంట గోధుమ
కారణం (ఆర్) - రబీ కాలాన్ని తెలంగాణలో యాసంగి అని పిలుస్తారు.
1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ

**5. క్రింది వాటిని జతపరుచుము**

| పంటలు | ఉత్పత్తి |
|---|---|
| 1. చెరుకు | ఎ. ఖమ్మం |
| 2. పత్తి | బి. కరీంనగర్ |
| 3. వరి | సి. ఆదిలాబాద్ |
| 4. పొగాకు | డి. మెదక్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**6. క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. తృణధాన్యము - మొక్కజొన్న
2. చిరుధాన్యము - జొన్నలు
3. నారపంట - చెరుకు
4. తోటపంట - కాఫి

**7. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించుము**
ఎ. తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి 40% విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది.
బి. తెలంగాణ రాష్ట్రము విత్తనాల రాష్ట్రంగా పిలుస్తున్నారు.
సి. హైబ్రిడ్ జొన్న, బాజ్రా విత్తనాలు నిజామాబాద్ నుండి సేకరిస్తున్నారు.
డి. దేశంలో హైబ్రిడ్ వరి విత్తనాలలో 90-95 శాతం కరీంనగర్ నుండి ఉత్పత్తి చేస్తున్నారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**8. వరిపంటను ప్రధానంగా పండించే కాలము**
1. అభీ కాలం 2. యాసంగి కాలం
3. జియాద్ కాలం 4. పైవేవీ కావు

**9. పత్తిపంటకి సంబంధించి సరైన అంశాలను ఎంచుకోండి**
ఎ. పత్తిని తెల్లబంగారం అని పిలుస్తారు.
బి. పత్తిపంట నల్లరేగడి నేలలకు అనుకూలమైనది.
సి. పత్తి ఉత్పత్తిలో ప్రధాన జిల్లా ఆదిలాబాద్
డి. పత్తి పండించడానికి ఉష్ణోగ్రత 20డిగ్రీల సెం.-32డిగ్రీల సెం. అవసరం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**10. దేశంలోని పశుసంపదలో తెలంగాణ రాష్ట్ర స్థానాలను జతపరుచుము.**

| | |
|---|---|
| 1. గొర్రెల పెంపకం | ఎ. 13వ స్థానం |
| 2. కోడిగుడ్ల ఉత్పత్తి | బి. 3వ స్థానం |
| 3. పాల ఉత్పత్తి | సి. 1వ స్థానం |
| 4. మాంసం | డి. 5వ స్థానం |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**11. చేనేత మిత్ర పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
1. జూన్ 02, 2016 2. జనవరి 01, 2017
3. మే 20, 2017 4. జూన్ 17, 2017

**12. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణ బియ్యపుగిన్నె అని కరీంనగర్‌ని పిలుస్తారు.
కారణం (ఆర్) - తెలంగాణలో వరి ఉత్పత్తిలో ప్రధాన జిల్లా కరీంనగర్
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**13. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. వ్యవసాయ పరిశోధనా కేంద్రం | ఎ. పోలాస్ |
| 2. నేషనల్ రీసర్చ్ సెంటర్ ఆన్ మీట్ | బి. ఉప్పల్ |
| 3. పసుపు బోర్డు కేంద్రం | సి. నిజామాబాద్ |
| 4. ఆయిల్ సీడ్స్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ | డి. హైద్రాబాద్ |

1. 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**14. దేశ విత్తన రాజధాని అని దేనిని పిలుస్తారు?**
1. ఆంధ్రప్రదేశ్ 2. తెలంగాణ
3. మధ్యప్రదేశ్ 4. ఉత్తరప్రదేశ్

**15. క్రింది వానిలో సరికాని అంశాన్ని ఎంచుకోండి?**
1. జియాద్ (జైద్) కాలంలో పుచ్చకాయలు, కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు.
2. జైద్ కాలంలో కుకుర్బేటిసి కుటుంబానికి చెందిన పంటలు పండిస్తున్నారు.
3.జైద్ కాలం పంటకాలం మార్చి నుండి మే వరకు.
4. జైద్ కాలాన్ని వేసవికాలంతో ఏకీభవిస్తారు.

**16. క్రింది వానిని జతపరుచుము**

| పెంపకం పేరు | అంశం |
|---|---|
| 1. చేపలు | ఎ. పిసి కల్చర్ |
| 2. ద్రాక్ష తోటలు | బి. విటికల్చర్ |
| 3. ఉద్యానవన పంటలు | సి. హార్టీకల్చర్ |
| 4. పట్టుపురుగులు | డి. సెరికల్చర్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**17. లేగదూడ ఆహార సబ్సిడీ కార్యక్రమం ఏది?**
1. సద్దిమూట పథకం 2. నీలి విప్లవం
3. గొర్రెల పంపిణీ కార్యక్రమం 4. సునందిని

**18. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. తెల్ల బంగారం | ఎ. జనుము |
| 2. సోమరిపంట | బి. జొన్న |
| 3. పేదవాడి ఆహారం | సి. చెఱుకు |
| 4. బంగారు పీచు | డి. పత్తి |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**19. వరంగల్ జిల్లాలో ఏ రకమైన పత్తిని అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు?**
1. పొడుగు గింజ పత్తి 2. చపాటి రకపు
3. సముద్ర పత్తిగింజ 4. పైవేవీ కావు

**20. క్రింది వానిలో ఏ జాతికి చెందిన గొర్రెలు తెలంగాణలో ఉన్నాయి?**
ఎ. డెక్కన్ జాతి బి. నెల్లూరు జాతి
సి. కాశ్మీరీజాతి డి. జోడిపి జాతి
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి మరియు డి

**21. తెలంగాణ రాష్ట్రంలో గేదెలు ఎక్కువ సంఖ్యలో గల జిల్లా**
1. ఖమ్మం 2. మెదక్
3. వరంగల్ 4. నల్గొండ

**22. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణ రాష్ట్రంలో రెండవ ప్రధాన పంట జొన్నపంటగా ఉన్నది.
కారణం (ఆర్) - రాష్ట్రంలో ఎర్ర, నల్లరేగడి, నేలలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**23. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించండి.**
ఎ.రాష్ట్రంలో పశుసంపద ఎక్కువగా మహబూబ్ నగర్ జిల్లాలో ఉంది.
బి. గొర్రెల సంఖ్యలో ప్రథమ స్థానంలో ఉన్నది.
సి. కోళ్ళ ఉత్పత్తిలో 3వ స్థానంలో ఉన్నది.
డి. పశుసంపదలో దేశంలో 8వ స్థానాన్ని తెలంగాణ ఆక్రమించింది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**24. క్రింది వానిని జతపరుచుము**

| అంశం | ప్రత్యేకం |
|---|---|
| 1. గుండ్రటి విప్లవం | ఎ. ఎరువులు |
| 2. వెండి విప్లవం | బి. మాంసం |
| 3. ఎరుపు విప్లవం | సి. కోడిగుడ్లు |
| 4. బూడిద విప్లవం | డి. బంగాళదుంపలు |

1. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**25. తెలంగాణ రాష్ట్రంలో లభించు ముఖ్యమైన పట్టు ఏది?**
ఎ. టస్సర్ పట్టు బి. మల్బరీ పట్టు
సి. ఈరి పట్టు డి. ముంగా పట్టు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**26. జొన్న పంటకి సంబంధించిన అంశాలను సరైనవి ఎంచుకోండి**
ఎ. హైబ్రిడ్ జొన్న విత్తనాలను నిజామాబాద్ నుండి సేకరిస్తున్నారు.
బి. జొన్నపంట ఎర్ర, నల్లరేగడి, ఇసుక నేలల్లో పండిస్తున్నారు.
సి. జొన్న పంట ఉత్పత్తిలో మహబూబ్‌నగర్ జిల్లా ఉన్నది.
డి. జొన్న పంట రాష్ట్రంలో రెండవ ప్రధానపంటగా ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు ఎ
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**27. తెలంగాణ రాష్ట్రంలో ఔషధ మొక్కలు మత్తు పదార్థాలను ఇచ్చే మొక్కలు, తోట పంటలు విస్తీర్ణం అధికంగా గల జిల్లాలు వరుసగా గుర్తించండి.**
1. మహబూబ్‌నగర్, ఖమ్మం
2. ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ
3. నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం
4. మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం.

**28. క్రింది వానిలో సరికానిది గుర్తించండి.**
1. పసుపు పంట విస్తీర్ణంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాం.
2. పసుపు పంట కోసం తెలిపేది పసుపు విప్లవం.
3. పసుపు ఉత్పత్తిలో నిజామాబాద్ జిల్లా ఉంది.
4. పసుపు ఉత్పాదకతలో ఆదిలాబాద్ జిల్లా.

**29. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. కోడిగుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానాన్ని కలిగి ఉంది.
బి. కోడిగుడ్ల ఉత్పత్తి కోసం చేసే విప్లవం వెండి విప్లవం.
సి. పౌల్ట్రీ ఫామ్ పితామహుడు బి.వి. రావు.
డి. జాతీయ కోడిగుడ్ల పరిశోధన కేంద్రం - హైదరాబాద్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**30. వరి పంటకు సంబంధించిన సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా సాగుచేస్తున్న వరి సోనా వరి రకము.
బి. తెలంగాణ వరి పరిశోధన కేంద్రం-జగిత్యాల జిల్లాలోని పోలాస
సి. సోనా వరికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.
డి. సోనా వరి అధిక దిగుబడి సామర్థ్యం ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి3 .
ఎ,బిమరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**31. ఇక్రిశాట్ ప్రస్తుతం ఏ జిల్లాలో ఉన్నది?**
1. మెదక్ 2. సంగారెడ్డి
3. సిద్దిపేట 4. రంగారెడ్డి

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4, 5)2, 6)3, 7)4, 8)1, 9)4, 10)2, 11)3, 12)1, 13)4, 14)2, 15)3, 16)1, 17)4, 18)2, 19)3, 20)4, 21)1, 22)2, 23)4, 24)3, 25)3, 26)4, 27)1, 28)2, 29)3, 30)4. 31)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**22. వ్యవసాయరంగంలో సేద్యపు నీటిపారుదల సౌకర్యాలను వేగవంతం కావించుటకు ఏర్పాటు చేయబడిన పథకం ఈ క్రిందివానిలో**
ఎ. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన
బి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం
సి. ప్రధానమంత్రి కృషి సంచయ్ యోజన
డి. పరమ్ ప్రగతి కృషి వికాస్ యోజన పథకం
జవాబు : సి

**23. భారతదేశంలో కుటీర మరియు లఘు పరిశ్రమలు ప్రముఖమైన పాత్రను పోషిస్తున్నాయి అనడానికి క్రింది వానిలో ప్రధానమైన అంశము**
ఎ. ఆర్థిక అసమానతలను తగ్గించడంలో కీలకపాత్ర
బి. ఉపాధి కల్పన
సి. ఆర్థికశక్తి కేంద్రీకరణ తగ్గుదలలో దోహదపడడం
డి. పైవన్నీ జవాబు : డి

**24. జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ప్రధాన లక్ష్యం ఈ క్రింది వానిలో ఏది సరైనది?**
ఎ. పరిశ్రమల పురోభివృద్ధికి పాటుపడడం
బి. జౌళి, పత్తి పరిశ్రమల ఆధునికీకరణ
సి. పారిశ్రామిక సంస్థల ఆధునికీకరణ పరపతి సౌకర్యాన్ని కల్పించడం
డి. భారీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించడం.
జవాబు : ఎ

**25. ఆర్థికాభివృద్ధిని సాధించడానికి భారీ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టాలని సూచించిన సిద్ధాంతం క్రింది వానిలో**
ఎ. సంతులిత వృద్ధి సిద్ధాంతం
బి. అసంతులిత వృద్ధి సిద్ధాంతం
సి. బిగ్‌పుష్ సిద్ధాంతం
డి. క్రిటికల్ మినిమమ్ ఎఫర్ట్ జవాబు : సి

**26. థియరీ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ గ్రంథ రచయిత**
ఎ. హారాడ్ - డోమర్ బి. రగ్నార్ ఫ్రిష్
సి. రగ్నార్ నర్క్స్ డి. ఆర్థర్ లూయిస్
జవాబు : డి

**27. జాతీయ ఆహారభద్రతా చట్టంకు సంబంధించి ముఖ్య అంశం క్రిందివానిలో**
ఎ. అమల్లోకి వచ్చిన సం. 2013 సెప్టెంబరు 12
బి. పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం
సి. ఆహారభద్రతను ప్రాథమిక హక్కుగా గుర్తించడం
డి. పైవన్నీ
జవాబు : డి

**28. భూమి అభివృద్ధి బ్యాంకును తొలత ఏ రాష్ట్రంలో స్థాపించారు?**
ఎ. పంజాబ్ బి. హర్యానా
సి. ఆంధ్రప్రదేశ్ డి. సిక్కిం
జవాబు : ఎ

**29. ఈ క్రింది అంశాలను జతపరచండి**

| అంతర్జాతీయ సంస్థ | స్థాపించిన / అమల్లోకి వచ్చిన సంవత్సరం |
|---|---|
| ఎ. ఐఎమ్ఎఫ్ | 1. 1945 డిసెంబరు 27 |
| బి. ఐబిఆర్‌డి | 2. 1995 జనవరి 1 |
| సి. జిఎటిటి | 3. 1944 |
| డి. డబ్ల్యు టి ఓ | 4. 1948 జనవరి 1 |

సరైన సమాధానాన్ని గుర్తించుము -
1. ఎ-3, బి-1, సి-4, డి-2
2. ఎ-1, బి-3, సి-4, డి-2
3. ఎ-4, బి-2, సి-1, డి-3
4. ఎ-2, బి-1, సి-4, డి-3
జవాబు : 2



## పారిశ్రామిక రంగం

**30. ఈ క్రింది అంశాలను జతపరచండి -**

| సంస్కరణలు | సిఫార్సు చేయబడిన కమిటీ |
|---|---|
| ఎ. బ్యాంకింగ్ సంస్కరణలు | 1. నరసింహం కమిటీ |
| బి. పన్ను సంస్కరణలు | 2. రంగరాజన్ కమిటీ |
| సి. ఇన్సూరెన్స్ రంగంలో సంస్కరణలు | 3. మల్హోత్రా కమిటీ |
| డి. పెట్టుబడుల ఉపసంహరణ | 4. రాజా చెల్లయ్య కమిటీ |

సరైన సమాధానాన్ని గుర్తించండి -
1. ఎ-4, బి-1, సి-2, డి-3
2. ఎ-1, బి-4, సి-3, డి-2
3. ఎ-1, బి-3, సి-2, డి-4
4. ఎ-2, బి-3, సి-4, డి-1 జవాబు : 1

**31. ఈ క్రింది అంశాలను జతపరచండి**

| జాతీయీకరణ | కమిటీ/ సంవత్సరం |
|---|---|
| ఎ. బ్యాంకుల జాతీయీకరణ | 1. నరసింహన్ కమిటీ |
| బి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏర్పాటు | 2. బి. శివరామన్ కమిటీ |
| సి. నాబార్డ్ ఏర్పాటు | 3. తివారీ కమిటీ |
| డి. సిక్ ఇండస్ట్రియల్ కంపెనీస్ యాక్ట్ | 4. హజారీ కమిటీ 1968 |

సరైన సమాధానాన్ని గుర్తించండి -
1. ఎ-4, బి-1, సి-2, డి-3
2. ఎ-1, బి-4, సి-2, డి-3
3. ఎ-1, బి-4, సి-3, డి-2
4. ఎ-1, బి-3, సి-4, డి-2
జవాబు : 3

**32. క్రింది అంశాలను జతపరుచుము**

| అంశము | జాతీయం చేయబడిన సం. |
|---|---|
| ఎ. ఎల్ఐసి | 1. 1973 జనవరి 1 |
| బి. యస్‌బిఐ | 2. 1949 |
| సి. ఆర్‌బిఐ | 3. 1955 జులై 1 |
| డి. జిఐసి | 4. 1956 |

సరైన సమాధానాన్ని గుర్తించుము
1. ఎ-3, బి-1, సి-4, డి-2
2. ఎ-1, బి-4, సి-3, డి-2
3. ఎ-3, బి-4, సి-1, డి-2
4. ఎ-4, బి-3, సి-2, డి-1
జవాబు : 4

**33. ఈ క్రింది అంశాలను జతపరుచుము**

| ప్రణాళిక | ప్రణాళికా వ్యూహకర్త |
|---|---|
| ఎ. మొదటి పంచవర్ష ప్రణాళిక | 1. అబ్దుల్ కలామ్, కె.సి. పంత్ |
| బి. రెండవ పంచవర్ష ప్రణాళిక | 2. లక్డావాలా |
| సి. ఆరవ పంచవర్ష ప్రణాళిక | 3. పి.సి. మహలనోబిస్ |
| డి. పదవ ప్రణాళిక | 4. విశ్వేశ్వరయ్య |

సరైన సమాధానాన్ని గుర్తించుము
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-3, బి-2, సి-1, డి-4
3. ఎ-1, బి-2, సి-4, డి-3
4. ఎ-4, బి-2, సి-1,డి -3 జవాబు : 1

**34. శ్వేత విప్లవానికి సంబంధించి ఈ క్రింది వానిలో సరైనది?**
ఎ. పాల ఉత్పత్తి
బి. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్
సి. జాతీయ పాల దినోత్సవం నవంబర్ 26
డి. పైవన్నీ జవాబు : డి

**35. గూడ్స్ & సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) కి సంబంధించి సరైన అంశం క్రింది వానిలో**
ఎ. అసిమ్‌దాస్ గుప్తా కమిటీ సిఫారసు మేరకు జిఎస్‌టిని 2014 డిసెంబర్ 19న లోక్‌సభలో ప్రవేశపెట్టారు.
బి. పరోక్ష పన్నుల నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, క్యాస్కేడింగ్ (పన్నుపై పన్ను ప్రభావం) ప్రభావాలను తొలగించడం.
సి. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మార్కెట్ అనేది జిఎస్‌టి ప్రాథమిక లక్ష్యం.
డి. పైవన్నీ సరైనవి.
జవాబు : డి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## విద్య, ఉద్యోగ సమాచారం

### యూపీఎస్సీ 2025 పరీక్షల షెడ్యూల్

**సివిల్ సర్వీసెస్**
- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్), IFS (ప్రిలిమ్స్),2025 నోటిఫికేషన్ జనవరి 22, 2025వ తేదీన విడుదలవుతుంది. ఫిబ్రవరి 11, 2025 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. మే 25న రాత పరీక్ష జరుగుతుంది.
- సివిల్ సర్వీసెస్ (మెయిన్స్) పరీక్ష 22 ఆగస్టు 2025 నుంచి 5 రోజులు నిర్వహిస్తారు.
- IFS (మెయిన్స్) పరీక్ష 11 నవంబరు 2025 నుంచి 7 రోజులు నిర్వహిస్తారు.

**ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ, సీడీఎస్**
- యూపీఎస్సీ ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ, సీడీఎస్ ఎగ్జామ్ (1) 2025 నోటిఫికేషన్ డిసెంబర్ 11, 2024 విడుదలవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు డిసెంబర్ 31 చివరితేదీ. ఏప్రిల్ 13, 2025న రాత పరీక్ష జరుగుతుంది.

**ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్**
- యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ సెప్టెంబర్ 18,2024 విడుదల అవుతుంది. అక్టోబర్ 8, 2024 దరఖాస్తులు ముగుస్తాయి. రాత పరీక్ష ఫిబ్రవరి 09, 2025న జరుగుతుంది.

**కంబైన్డ్ జియో-సైంటిస్ట్**
- యూపీఎస్సీ కంబైన్డ్ జియో-సైంటిస్ట్ (ప్రిలిమ్స్) 2025 నోటిఫికేషన్ సెప్టెంబర్ 4, 2024న విడుదలవుతుంది. సెప్టెంబర్ 24, 2024 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 09, 2025న రాత పరీక్ష జరుగుతుంది.

**సిఐఎస్ఎఫ్ ఏసీ (ఈఎక్స్ఈ) ఎల్‌డీసీఈ**
- యూపీఎస్సీ సిఐఎస్ఎఫ్ ఏసీ (ఈఎక్స్ఈ) ఎల్‌డీసీఈ 2025 నోటిఫికేషన్ డిసెంబర్ 4, 2024న విడుదలవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 24, 2024 వరకు కొనసాగుతుంది. రాత పరీక్ష మార్చి 09, 2025 జరుగుతుంది.

**ఐఈఎస్/ ఐఎస్ఎస్**
- యూపీఎస్సీ ఐఈఎస్/ ఐఎస్ఎస్ ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ ఫిబ్రవరి 12, 2025న విడుదలవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 04,2025తో ముగుస్తుంది. జూన్ 20, 2025 రాత పరీక్ష జరుగుతుంది.

**కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామ్**
- యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ ఫిబ్రవరి 19, 2025న విడుదలవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 11, 2025తో ముగుస్తుంది. జులై 20, 2025 రాత పరీక్ష ఉంటుంది.

**సీపీఎఫ్(ఏసీ) ఎగ్జామ్**
- యూపీఎస్సీ సీపీఎఫ్(ఏసీ) ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ మార్చి 05, 2025న విడుదల అవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 25, 2025తో ముగుస్తుంది. ఆగస్టు 03, 2025 రాత పరీక్ష ఉంటుంది.

**ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ, సీడీఎస్ ఎగ్జామ్ (2)**
- యూపీఎస్సీ ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ, సీడీఎస్ ఎగ్జామ్ (2)2025 నోటిఫికేషన్ మే 28,2025న విడుదల అవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జూన్ 17, 2025తో ముగుస్తుంది. రాత పరీక్ష సెప్టెంబర్ 14, 2025 ఉంటుంది.

**ఎస్‌వో/ స్టెనో(జీడీ-బి/జీడీ-1) ఎల్‌డీసీఈ**
- యూపీఎస్సీ ఎస్‌వో/ స్టెనో(జీడీ-బి/జీడీ-1) ఎల్‌డీసీఈ 2025 నోటిఫికేషన్ సెప్టెంబర్ 17, 2025న విడుదల అవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 07, 2025తో ముగుస్తుంది. డిసెంబర్ 13, 2025 రాత పరీక్ష ఉంటుంది.

**ఏపీ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్..**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహిస్తారు. రోజుకు రెండు షిఫ్టుల చొప్పున పరీక్షలు జరుగుతాయి. మొదటి షిఫ్టులో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. రెండో షిఫ్టులో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి.

మే 24వ తేదీన ఫస్ట్ ల్యాంగ్వేజ్ పేపర్-1, మే 25వ తేదీన ఇంగ్లిష్ పేపర్-1, మే 27వ తేదీన మ్యాథమెటిక్స్ పేపర్-1ఏ, 2ఏ, బయాలజీ పేపర్-1, 2, సివిక్స్ పేపర్-1, 2 మే 28వ తేదీన మ్యాథమెటిక్స్ పేపర్-1బీ, 2బీ, జువాలజీ పేపర్-1, 2 మే 29వ తేదీన హిస్టరీ పేపర్-1, 2, ఫిజిక్స్ పేపర్-1, 2, ఎకనామిక్స్ పేపర్-1, మే 30వ తేదీన కెమిస్ట్రీ పేపర్-1, 2, కామర్స్ పేపర్-1, 2, సోషియాలజీ పేపర్-1, 2, ఫైన్‌ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్-1, మే 31వ తేదీన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, 2, లాజిక్ పేపర్-1, 2, బ్రిడ్జికోర్సు గణితం పేపర్-1, 2 జూన్ 1వ తేదీన మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, 2, జాగ్రఫీ పేపర్-1, 2.

సూర్య
www.suryaa.com



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

ఏప్రిల్ 22- 28

- గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కూలిన భవనాల శకలాలు, పేలని ఆయుధాలను తొలగించడానికి 14 ఏళ్ల సమయం పట్టవచ్చని ఐక్య రాజ్య సమితి(ఐరాస) అంచనా వేసింది.
- ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని దుబాయ్‌లో నిర్మించబోతున్నారు. ప్రస్తుతం ఈ నగరంలోని విమానాశ్రయానికి ఐదు రెట్లు పెద్దదైన ఎయిర్‌పోర్ట్ త్వరలో ఇక్కడ ఏర్పాటుకాబోతున్నట్లు దుబాయ్ రాజు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ప్రకటించారు. 35 బిలియన్ డాలర్ల (రూ.2.9 లక్షల కోట్లు) ఖర్చుతో 'అల్ మక్తూమ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' నిర్మాణాన్ని చేపడుతున్నారు.
- చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధన కేంద్రం నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నట్లు చైనా ప్రకటించింది. రెండు దశల్లో ఈ ప్రాజెక్ట్ చేపడతారు. 2035 నాటికి ఈ ప్రాజెక్ట్ తొలి దశను పూర్తి చేయాలని భావిస్తున్నారు.
- క్యూబాలో నగదు సంక్షోభం ఏర్పడింది. రోజువారీ కార్యకలాపాలకు సైతం నగదు లభించకపోవడంతో దేశంలోని పలు ప్రాంతాల్లో నగదు కోసం బ్యాంకులు, ఏటీఎంల ముందు పౌరులు బారులు తీరారు. ప్రభుత్వంలో పెరుగుతున్న ద్రవ్య లోటు ఈ పరిస్థితికి కారణమని క్యూబాకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త ఒమర్ ఎవర్లేనీ పెరెజ్ పేర్కొన్నారు.
- పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ (73) ఆ దేశ ఉప ప్రధానమంత్రిగా నియమితులయ్యారు.
- అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన అందాల పోటీల్లో పాల్గొన్న అర్జెంటీనాకు చెందిన 60 సంవత్సరాల అలెజాండ్రా మారిసా రోడ్రిగ్జ్ కిరీటం దక్కించుకుంది. అమె వృత్తిరీత్యా న్యాయవాది, జర్నలిస్ట్.
- స్వలింగ సంపర్క సంబంధాలను నేరంగా పరిగణిస్తూ ఇరాక్ పార్లమెంట్ ఒక చట్టాన్ని ఆమోదించింది. దీనిని ఉల్లంఘించిన వారికి 15 ఏళ్ల గరిష్ఠ కారాగార శిక్ష విధిస్తారు.
- నైజీరియాలోని దేశ రాజధాని అబూజ సమీపంలోని సులేజాలో జైలు నుంచి 118 మంది ఖైదీలు పరారయ్యారు.
- అర్జెంటీనాలో భారీ రాక్షసబల్లి(డైనోసార్) ఆనవాళ్లను పరిశోధకులు గుర్తించారు.
- అమెరికా పౌరసత్వాన్ని పొందడంలో మెక్సికన్ల తర్వాత భారతీయులు రెండో స్థానంలో నిలిచారు. మొత్తం 66 వేల మంది భారతీయులకు అమెరికా పౌరసత్వం ఉంది.
- కువైట్‌లో తొలిసారిగా హిందీలో రేడియో ప్రసారాలు ప్రారంభమయ్యాయి.
- కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ప్రసంగిస్తుండగా కొందరు ఖలిస్థానీ అనుకూల నినాదాలు చేయడంపై భారత్ తీవ్ర నిరసన తెలిపింది.
- అర్మేనియాకు ఆయుధాలను సరఫరా చేస్తే చూస్తూ ఊరుకోబోమని అజర్‌బైజాన్ దేశం భారత్‌తో పాటు ఫ్రాన్స్, గ్రీస్ దేశాలను ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేసింది.
- ఎంపీ5 సబ్‌మెషీన్ గన్‌లకు సంబంధించిన విడిభాగాలు, ఉపకరణాల కొనుగోలుపై జాతీయ భద్రతా దళం(ఎన్ఎస్‌జీ) చేసిన అభ్యర్థనకు జర్మనీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో భారత్, జర్మనీ మధ్య సంబంధాలు మరింత బలోపేతమయ్యే దిశగా కీలక పరిణామం చోటు చేసుకున్నట్లైంది.
- 2023లో 59 దేశాల్లో దాదాపు 282 మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆకలిని ఎదుర్కొన్నారని ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్' తెలిపింది. ఈ సంఖ్య 2022 కంటే 2.4 కోట్లు ఎక్కువ ఉంది. ఆహార సంక్షోభంపై గ్లోబల్ రిపోర్ట్ ప్రకారం ఆకలితో అలమటిస్తున్న వారిలో పిల్లలు, మహిళలు ఎక్కువగా ఉన్నారని వెల్లడించింది. 32 దేశాలలో 36 మిలియన్లకు పైగా ఐదేళ్లలోపు పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక తెలిపింది. దీని కారణంగా గాజా స్ట్రిప్, సూడాన్‌లలో ఆహార భద్రత పరిస్థితి మరింత దిగజారింది. మొత్తంగా 2023లో పోషకాహార లోపం పరిస్థితి మరింత దిగజారిందని వెల్లడించింది. దీనికి రెండు కారణాలు ఉన్నాయని తెలుపగా వాటిలో మొదటిది దేశాల మధ్య యుద్ధం, రెండవది ప్రకృతి వైపరీత్యాల కారణంగా పెరిగిన స్థానభ్రంశమని చెప్పింది. ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్(Global Report on Food Crises)'లో ఈ సమాచారాన్ని వెల్లడించింది.
- ప్రపంచంలో తీవ్రమైన ఆకలితో బాధపడుతున్న మొదటి 10 దేశాల సంఖ్య, ఆ దేశం ఆకలితో బాధపడుతున్న వ్యక్తుల (మిలియన్లలో) వివరాలు..
  1. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో 25.8
  2. నైజీరియా 24.8
  3. సుడాన్ 20.2
  4. ఆఫ్ఘనిస్తాన్ 19.9
  5. ఇథియోపియా 19.7
  6. యెమెన్ 18.0
  7. సిరియా 12.8
  8. బంగ్లాదేశ్ 11.9
  9. పాకిస్తాన్ 11.8
  10. మయన్మార్ 10.6





## జాతీయం


ఏప్రిల్ 22 - 28

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మ పురస్కారాలు అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మ విభూషణ్ పురస్కారాన్ని వెంకయ్య నాయుడు, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం) సంబంధీకులు, ప్రముఖ భరత నాట్య నృత్యకారిణి పద్మా సుబ్రమణ్యం అందుకున్నారు. నటుడు మిథున్ చక్రవర్తి, గాయని ఉషా ఉతుప్, యూపీ మాజీ గవర్నర్ రామ్ నాయక్, పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ పద్మభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. తెలంగాణలోని నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాయిద్య కళాకారుడు దాసరి కొండప్ప పద్మశ్రీ అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మ అవార్డులు ప్రకటించగా అందులో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని మోదీ తదితరులు హాజరయ్యారు
- కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాది మాథ్యూస్ జే నెడుంపర దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది
- 2020-2100 మధ్య హిందూ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 1.4 డిగ్రీల నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉన్నదని తాజా అధ్యయనం అంచనా వేసింది.
- మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ముంబై పోలీసులు నటుడు సాహిల్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు.
- చాట్‌లు, కాల్స్, వీడియోలు, ఫైల్స్, వంటి వాటిని గోప్యంగా ఉంచే ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విధానాన్ని వదులుకోమని ఒత్తిడి చేస్తే భారత్‌లో తమ సేవలు నిలిపివేయాల్సి వస్తు oదని వాట్సాప్ తెలిపింది.




- కొవిషీల్డ్ కొవిడ్ టీకాతో దుష్ప్రభావాలు తలెత్తడం నిజమేనని టీకా తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా తొలిసారి కోర్టులో అంగీకరించింది.
- పెళ్లి సందర్భంగా వధువుకు పుట్టింటి వారు బహుమతిగా ఇచ్చే స్త్రీ ధనంపై సుప్రీం కోర్టు కీలకమైన తీర్పును వెలువరించింది. స్త్రీ ధనంపై భర్తకు ఎలాంటి హక్కు ఉండదు, వాడుకున్నా తిరిగి ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
- భారత్‌తో వాణిజ్య చర్చలు ప్రారంభించాలని పాక్ వ్యాపారవేత్తలు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కి విజ్ఞప్తి చేశారు.
- మళ్లీ పేపర్ బ్యాలెట్ వాడకం, ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను సరిచూడడం కుదరదు అని సుప్రీంకోర్టు తెలిపింది.
- రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ 17వ అధ్యక్షునిగా స్వామి గౌతమానందజీ మహారాజ్ (95) ఎన్నికయ్యారు. గత నెలలో స్వామి స్మరణానందజీ మహారాజ్ పరమపదించటంతో ఈ నియామకం జరిగింది.
- డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను అభివృద్ధి చేసింది.
- పని ప్రదేశాల్లో మహిళల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'శిశు సంరక్షణ సెలవు' మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొన్నది.
- గ్రేటర్ చెన్నైలో వచ్చే ఏడాది మార్చి నుంచి ఎగిరే విద్యుత్ ట్యాక్సీ సేవలు ప్రారంభం కానున్నాయి. దీని ద్వారా నగరం నుంచి 14 నిమిషాల వ్యవధిలో శివారు ప్రాంతమైన తాంబరం చేరుకోవచ్చు.
- విదేశీ విద్యార్థుల కోసం అదనంగా 25% సీట్లను పెంచుకోవచ్చని ఉన్నత విద్యా సంస్థలకు యూజీసీ సూచించింది. ప్రస్తుతం అనుమతించిన సీట్లకు అదనంగా వీటిని పెంచుకోవచ్చని తెలిపింది.
- లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం 'ఆమ్ ఆద్మీ పార్టీ' రూపొందించిన పాటను భారత ఎన్నికల సంఘం నిషేధించింది.
- గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు దక్షిణాది రాష్ట్రాల్లో తాండవిస్తున్నాయి. సీడబ్ల్యూసీ విడుదల చేసిన నివేదిక ప్రకారం తెలంగాణ, ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో చాలా రిజర్వాయర్లలో నీటిమట్టం అడుగంటిపోయింది.
- ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లాలోని అడవిలో 36 గంటలుగా చెలరేగుతున్న మంటలను భారత వైమానిక దళం అదుపు చేసింది.
- ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసిన లాంగ్ రేంజ్ సూపర్ సానిక్ 'రాంపేజ్' క్షిపణులను వాయుసేన, నౌకా దళాలకు అందజేశారు. దీంతో భారత యుద్ధ విమానాలకు మరో అస్త్రం జతపడినట్లైంది.

## రాష్ట్రీయం



- ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌దారులకు మే 1వ తేదీనే బ్యాంకు ఖాతాలో పింఛన్ డబ్బు జమ చేస్తున్నట్లు ప్రకటించారు.
- వారసత్వంగా వచ్చే రెటీనా వ్యాధులను గుర్తించేదుకు రెటీనల్ పిగ్మెంట్ ఈపీథీలియం (ఆర్‌పీఈ) 65లోని ఉత్పరివర్తనాలు ఎంతగానో సహకరిస్తాయని ఎల్‌వీ ప్రసాద్ వైద్యసంస్థ తెలిపింది.



- ఐడీఈఏ అధ్యక్షుడిగా వీసీ సీతారామారావు ఎంపికయ్యారు. రాష్ట్రాల ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ (ఐడీఈఏ) కొత్త కార్యవర్గం ఏర్పాటైంది.
- శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీదేవి ప్రసాద్ ప్రతిష్ఠాత్మకమైన 31వ యుధ్‌వీర్ పురస్కారానికి ఎంపికయ్యారు.
- రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు.
- సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చిత్తూరు నగరంలో గంగజాతర మే 13, 14 తేదీల బదులు 21, 22 తేదీల్లో జరుగుతుంది.
- జాతీయ అండర్-14 టెన్నిస్ సిరీస్ భువనగిరిలో ప్రారంభమైంది. ఆరు రోజుల పాటు సాగనున్న సిరీస్‌లో తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిషా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 143 మంది బాల, బాలికలు పాల్గొంటున్నారు..
- చెన్నై-తిరుపతి మధ్య వందే మెట్రో రైళ్లు నడిపేందుకు రెండు నెలల పాటు ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

## క్రీడలు



- పాకిస్థాన్ వన్డే, టీ20 జట్లకు గ్యారీ కిర్‌స్టెన్ (దక్షిణాఫ్రికా) కోచ్‌గా వ్యవహరించనున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో జేసన్ గిలెస్పీ (ఆస్ట్రేలియా) కోచ్‌గా వ్యవహరించనున్నాడు.
- దోహాలో జరిగిన షాట్‌గన్ ఒలింపిక్ చివరి క్వాలిఫికేషన్ టోర్నీ స్కీట్ విభాగంలో మహేశ్వరి చౌహాన్ రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో భారత్‌కు మరో బెర్త్ సాధించింది.
- తెలంగాణ యువ చెస్ ప్లేయర్ అదుల్ల దివిత్‌రెడ్డి అల్బేనియా వేదికగా జరుగుతున్న ప్రపంచ క్యాడెట్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ అండర్-8 ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు.
- ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1లో భారత పురుషుల రికర్వ్ జట్టు 14 ఏండ్ల తర్వాత స్వర్ణం నెగ్గింది.
- పాకిస్థాన్ మహిళల జట్టు మాజీ కెప్టెన్ బిస్మా మరూఫ్ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది.
- కిగాలి(రువాండ) వేదికగా జరిగిన వరల్డ్ టూర్ టెన్నిస్ ఐటీఎఫ్ జూనియర్ సర్క్యూట్‌లో తెలంగాణ యువ ప్లేయర్ సూకల శాన్వితరెడ్డి డబుల్స్ రన్నరప్‌గా నిలిచింది.
- ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు యువ సెయిలర్ నేత్రా కుమనన్ అర్హత సాధించింది.
- ఆర్చరీ ప్రపంచకప్‌లో తెలుగు యువ ఆర్చర్ వెన్నం జ్యోతిసురేఖ పారిస్ ఒలింపిక్స్‌కు ముందు అద్భుత ప్రదర్శనతో మూడు పసిడి పతకాలు సాధించింది. వేర్వేరు కాంపౌండ్ విభాగాల్లో భారత ఆర్చర్లు ఐదు పతకాలు సాధించారు.

